VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దిన పత్రిక
రంగారెడ్డి, నల్గొండ : శనివారం 12.09.2026
సంపుటి : 09 సంచిక : 92, పేజీలు : 12 , వెల:రూ . 5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH
www.velthuru.com




## పాలిటెక్నిక్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రసక్తే లేదు: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 11:

## రైతు సమస్యల పరిష్కారానికై అసెంబ్లీకి భారీ ట్రాక్టర్ ర్యాలీ

- BJLP డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారి నాయకత్వంలో వినూత్న నిరసన

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 11:**



రాష్ట్రంలో తీవ్ర సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తక్షణమే 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన' (PMFBY) అమలు చేసి రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని బీజేఎల్పి (BJLP) డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు శుక్రవారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పాయల్ శంకర్ గారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాస ప్రాంగణం నుండి అసెంబ్లీ వరకూ ట్రాక్టర్ నడుపుతూ బీజేపీ శాసన సభ్యులు వినూత్న నిరసన ర్యాలీ నిర్వహించారు.

▶ మిగతా 2లో

## చెరువుల హద్దులకు రక్షణ కవచం...

- మత్స్యకారుల బతుకులకు భరోసా
- ఎఫ్‌టీఎల్ హద్దుల పరిరక్షణపై రాజీ పడబోం
- అన్ని చెరువులకు పరిరక్షణ కమిటీల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం
- ఇప్పటికే 44 వేల చెరువులకు జియో ట్యాగింగ్
- నెల్లికల్ ఎత్తిపోతల పథకంపై సభాముఖంగా విస్పష్టమైన హామీ
- జూన్ 2027 నాటికి 7,800 ఎకరాలకు సాగునీరు
- డిసెంబర్ 2027 నాటికి మొత్తం 24 వేల ఎకరాల ఆయకట్టుకు జలసిరులు
- పీడీఎస్‌లో అదనపు నిత్యావసర సరుకుల పంపిణీపై సానుకూల పరిశీలన
- శాసనమండలిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 11:**

చెరువు నిండితే పల్లె పచ్చబడుతుందని, మత్స్యకారుడి వల నిండితే అతని కుటుంబంలో వెలుగులు విరుస్తాయని,

## రూపాయి భారం లేకుండా ఉద్యోగులకు కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా

- రాష్ట్రంలో 12.91 లక్షల మందికి లబ్ధి.. జీవో 77 ద్వారా అమలు
- ఇప్పటికీ 89 మంది ఉద్యోగ కుటుంబాలకు ప్రమాద బీమా అందించాం
- శాసనమండలిలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 11:**




రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమగ్రంగా సమాధానమిచ్చారు. ఖజానాపై గానీ, ఉద్యోగుల వేతనాలపై గానీ ఒక్క రూపాయి భారం పడకుండా, మానవీయ కోణంలో దేశంలోనే తొలిసారిగా రూ. కోటి దాకా ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించినట్లు ఆయన స్పష్టం చేశారు.

## విద్యావ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తోంది

- అసెంబ్లీలో బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధ్వజం
- 21 వేలకు పైగా బడులు శిథిలావస్థ చేరాయి.
- రూ.15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.
- పాలిటెక్నిక్ జీవో 97ను తక్షణమే రద్దు చేయాలి.
- స్కూల్స్ లో కనీస వసతులు కల్పించాలి.
- అధ్యాపక ఖాళీలను వెంటనే భర్తీ చెయ్యాలి.




**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 11:**

## పాలిటెక్నిక్‌ల ప్రైవేటీకరణ ప్రసక్తే లేదు

- AICTE గుర్తింపు, ECET లేటరల్ ఎంట్రీ కొనసాగుతాయి
- ప్రభుత్వ లెక్చరర్ల ఉద్యోగ హోదా, ప్రమోషన్లకు ఎలాంటి ఇబ్బంది లేదు
- విద్యార్థులకు ఆధునిక స్కిల్‌సెట్స్.. మెరుగైన ఉద్యోగ అవకాశాలే లక్ష్యం
- పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ
- పాలిటెక్నిక్‌లను రూ.800 కోట్లతో ఆధునీకరించబోతున్నాం




- అసెంబ్లీ వేదికగా విద్యార్థులు, లెక్చరర్లకు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి భరోసా

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 11:**

## రైతు కోరుకున్న పనిముట్లు.. నచ్చిన కంపెనీ నుంచే కొనుగోలు చేసుకునేలా యాంత్రీకరణ పథకం

- సబ్సిడీ సొమ్ము నేరుగా రైతుఖాతాకే బదిలీ
- రైతుల డిమాండ్‌కు అనుగుణంగా వ్యవసాయ యాంత్రీకరణకు ప్రభుత్వం పెద్దపీట: మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు
- మండలిలో మంత్రి తుమ్మల సమాధానం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 11:**

రైతులు తమకు అవసరమైన వ్యవసాయ పనిముట్లను, తమకు నచ్చిన కంపెనీ నుంచి కొనుగోలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం యాంత్రీకరణ పథకాన్ని అమలు చేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు.




## బీసీలకు రాజకీయంగా, సామాజికంగా దక్కాల్సిన అవకాశాలపై బీజేపీ నిరంతరం పోరాడుతోంది:

- ఏమ్మెల్యే పాయల్ శంకర్
- బీసీలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి: పాయల్ శంకర్
- 65 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో బీసీలకు దక్కిన అవకాశాలపై సమాధానం చెప్పాలి




**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 11:**

## విద్యే సామాజిక మార్పుకు చోదకశక్తి: సీఎం రేవంత్ రెడ్డి


- విద్యా విధానంపై అసెంబ్లీలో చర్చ శుభ పరిణామం.. సభ్యుల సూచనలను స్వీకరించేందుకు ప్రభుత్వం సిద్ధం
- మూడేళ్లలో విద్యా శాఖ బడ్జెట్ రూ.7,554 కోట్లు పెంపు.. 55 రోజుల్లో 10,006 మంది ఉపాధ్యాయుల నియామకం




**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 11:**

## పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు; మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 11:**



దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం గొప్ప కార్యక్రమంగా నిలుస్తోందని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. రాష్ట్రంలో దాదాపు రెండు లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం చేపట్టడం శుభపరిణామమని పేర్కొన్నారు.శాసనమండలిలో ఇందిరమ్మ ఇళ్ల అంశంపై మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్ దేశంలో పేదవాడి సొంతింటి కలను సాకారం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఇళ్లు నిర్మించకుండా, అల్లుడు వస్తే ఎక్కడ పడుకుంటాడు అంటూ ఎగతాళి చేసే పరిస్థితి నెలకొందని విమర్శించారు. నిజామాబాద్‌లో పైలట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం మరింత వేగంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన రూ.720 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాల్సిన అవసరం ఉందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రం నిధులు విడుదల చేస్తే ఇళ్ల నిర్మాణం మరింత వేగంగా పూర్తయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.గతంలో ఇళ్ల పేరుతో బీఆర్ఎస్ ప్రజల ఓట్లు దండుకుందని ఆయన ఆరోపించారు. అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కారణంగా ఆ పార్టీ పరిస్థితి దిగజారిందన్నారు. పాపం పండి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు అని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. పేదల సంక్షేమం, వారికి సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మట్టి వినాయకుడిని అందించిన మంత్రి పొన్నం ప్రభాకర్

- మట్టి వినాయకుల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న బీసీ సంక్షేమ శాఖ

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 11:**



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మట్టి వినాయకుడిని అందజేశారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, వినాయక చవితి సందర్భంగా రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా పర్యావరణహితమైన మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించాలని బీసీ సంక్షేమ శాఖ ప్రజలకు అవగాహన కల్పిస్తోంది.మట్టి వినాయకులను అందించడం పట్ల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, బీసీ సంక్షేమ శాఖకు ధన్యవాదాలు తెలిపారు.

పర్యావ రణ పరిరక్షణకు దోహదపడే ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.మట్టి వినాయకుల వినియోగం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు సంప్రదాయ పద్ధతులను ప్రోత్సహించవచ్చని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజలందరూ పర్యావరణహితమైన మట్టి గణపతులను వినియోగించి వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో, పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

# బీసీలకు రాజకీయంగా, సామాజికంగా దక్కాల్సిన అవకాశాలపై బీజేపీ నిరంతరం పోరాడుతోంది:

- **పార్లమెంట్‌లో బీసీల హక్కుల కోసం బీజేపీ ఎంపీల పోరాటం తెలంగాణ ఏర్పడిన తర్వాత బీసీలకు దక్కిన రాజకీయ అవకాశాలెన్ని?**
- **బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక న్యాయం జరగాలి: పాయల్ శంకర్**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 11:**

బీసీలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ, సామాజిక, ఆర్థిక అవకాశాలు దక్కాల్సిన అవసరం ఉందని బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.దేశంలో దాదాపు 65 ఏళ్ల పాటు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ బీసీలకు వారి జనాభాకు అనుగుణంగా రాజకీయ అవకాశాలు కల్పించలేదని ఆయన విమర్శించారు. బీసీల సమస్యలను పార్లమెంట్‌లో బలంగా ప్రస్తావిస్తూ, వారి హక్కుల కోసం బీజేపీ ఎంపీలు నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా వివిధ ప్రభుత్వాల హయాంలో బీసీలకు దక్కిన రాజకీయ అవకాశాలు, మంత్రి పదవులు, ప్రాతినిధ్యం పరిశీలిస్తే వారి జనాభాకు తగిన న్యాయం జరగలేదని పాయల్ శంకర్ పేర్కొన్నారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా బీసీలకు ఎన్ని మంత్రి పదవులు, ఎలాంటి రాజకీయ అవకాశాలు కల్పించారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో బీసీలపై హామీలు ఇవ్వడం కాకుండా, అధికారంలో ఉన్నప్పుడు వారికి ఎంత ప్రాతినిధ్యం కల్పించారో స్పష్టం చేయాలని అన్నారు.బీసీలు కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా అధికారంలో భాగస్వాములుగా, నిర్ణయాలు తీసుకునే స్థాయిలో ఉండాలన్నదే బీజేపీ వైఖరి అని పాయల్ శంకర్ స్పష్టం చేశారు.బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగడంతో పాటు విద్య, ఉద్యోగాలు, ఆర్థికాభివృద్ధి, సామాజిక గౌరవం కల్పించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# రూపాయి భారం లేకుండా ఉద్యోగులకు కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా

**ఒక్క రూపాయి ప్రీమియం లేకుండానే బీమా:**

"ఉద్యోగికి అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే వారి కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడుతుంది. అటువంటి కుటుంబాలకు జీవితకాల భరోసా కల్పించాలనే ఆలోచనతోనే ఈ పథకాన్ని తీసుకొచ్చాం" అని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వం ప్రతి నెలా బ్యాంకుల ద్వారా జీతాలు చెల్లిస్తున్నందున, బ్యాంకర్లతో చర్చించి వారి వ్యాపార పురోగతికి అనుగుణంగా ఇన్సూరెన్స్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నామని వెల్లడించారు. అందుకోసమే ప్రభుత్వం 16 ప్రముఖ బ్యాంకులతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని, ఈ మేరకు ఆర్థిక శాఖ జీవో నంబర్ 77 ను జారీ చేసిందని వివరించారు.

**89 క్లెయిమ్‌ల పరిష్కారం**

ఈ పథకం ద్వారా ఇప్పటికే 89 ఉద్యోగ కుటుంబాలకు ప్రమాద బీమా పరిహారాన్ని అందించినట్లు తెలిపారు. ఇందులో సింగరేణిలో 50, విద్యుత్ శాఖ (SPDCL, NPDCL, TGGENCO) ఉద్యోగులు 15, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు 24 మంది ఉన్నారు. రూ. 2.20 కోట్ల నుంచి రూ. 3 కోట్ల వరకు ఎయిర్ యాక్సిడెంట్ కవరేజ్ బ్యాంకులు అందించే శాలరీ మరియు పెన్షన్ అకౌంట్ ప్యాకేజీల ఆధారంగా బీమా ప్రయోజనాలు వర్తిస్తాయని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రమాదవశాత్తు మరణం, శాశ్వత వైకల్యం వంటి సందర్భాల్లో ఉచిత బీమా వర్తిస్తుందన్నారు. అంతేకాకుండా విమాన ప్రమాదంలో మరణిస్తే రూ. 2.20 కోట్ల నుంచి రూ. 3 కోట్ల వరకు కవరేజ్ లభిస్తుందని, సాధారణ ప్రమాద మరణానికి కూడా కొన్ని కేటగిరీల్లో రూ. 1.50 కోట్ల కంటే ఎక్కువ బీమా అందుతుందని స్పష్టం చేశారు.

**12.91 లక్షల మందికి ప్రయోజనం**

రాష్ట్రంలో మొత్తం 12,91,046 మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల వ్యవస్థకు ఈ పథకం వర్తిస్తుందని వెల్లడించారు. ఇందులో 5,18,293 మంది రెగ్యులర్ ప్రభుత్వ సిబ్బంది (3,58,138 మంది రెగ్యులర్ ఉద్యోగులు, 29,900 మంది గ్రాంట్-ఇన్-ఎయిడ్, 4,328 మంది యూనివర్సిటీ సిబ్బంది, 8,716 మంది ఇతర సంస్థల సిబ్బంది, 1,17,211 మంది కార్పొరేషన్లు/పిఎస్‌యూ ఉద్యోగులు) ఉన్నారు. అలాగే 5,00,158 మంది తాత్కాలిక సిబ్బంది (85,255 మంది కాంట్రాక్ట్ సిబ్బంది, 49,396 మంది గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లు, 1,32,798 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, 15,762 మంది డైలీ వేజెస్ సిబ్బంది, 2,16,947 మంది గౌరవవేతనం వర్కర్లు) మరియు 2,72,615 మంది పెన్షనర్లు (1,58,540 మంది సర్వీస్ పెన్షనర్లు, 1,10,976 మంది ఫ్యామిలీ పెన్షనర్లు కేటగిరీ-1, 1,846 మంది కేటగిరీ-2 పెన్షనర్లు, 1,253 మంది ప్రొవిజనల్ పెన్షనర్లు) కవర్ అవుతారని వివరించారు. ఈ పథకాన్ని తొలుత ఫిబ్రవరి 2024లో సింగరేణి ఉద్యోగులకు, ఆ తర్వాత జూన్ 2024 నుంచి విద్యుత్ శాఖ సిబ్బందికి ప్రారంభించి, ప్రస్తుతం రాష్ట్రంలోని కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులతో పాటు అందరికీ వర్తింపజేశామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ మేరకు అన్ని శాఖల అధిపతులకు, కార్యదర్శులకు కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని సభకు వివరించారు.

# విద్యావ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తోంది

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 11:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వల్ల విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని భారతీయ జనతా పార్టీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శాసన సభలో విద్యాశాఖ పద్దులపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, దేశంలోనే విద్యారంగానికి అత్యల్పంగా కేవలం 8.2 శాతం మాత్రమే బడ్జెట్ కేటాయిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఎద్దేవా చేశారు. బీహార్ లాంటి రాష్ట్రాలు విద్యకు 20 శాతం నిధులు కేటాయిస్తుంటే, తెలంగాణలో కనీసం పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రి కూడా లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రైమరీ స్కూళ్ల నుంచి ఉన్నత విద్యాసంస్థల వరకు అన్నీ మూతపడే దుస్థితికి చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ విద్యార్థుల పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దాదాపు ₹15,000 కోట్ల బకాయిలు పేరుకుపోవడంతో కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వక దాదాపు 40 లక్షల మంది విద్యార్థులు ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని కోరుతూ తాము శాంతియుతంగా విద్యార్థుల సంతకాలు చేసిన వినతిపత్రాలు ఇవ్వడానికి సెక్రటేరియట్‌కు వెళ్తే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుతో పాటు తమను అరెస్టు చేసి పోలీస్ వాహనాల్లో తరలించడం సిగ్గుచేటన్నారు. అలాగే పాలీటెక్నిక్ విద్యార్థుల ప్రయోజనాలను దెబ్బతీసేలా తెచ్చిన వివాదాస్పద జీవో 97ను తక్షణమే రద్దు చేయాలని, విద్యార్థులపై పోలీసుల దాడులను ప్రభుత్వం విరమించుకోవాలని స్పష్టం చేశారు.రాష్ట్రంలోని గురుకులాలు, ప్రభుత్వ బడుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ఏలేటి ఆందోళన వ్యక్తం చేశారు. కలుషిత ఆహారం, పాముకాట్ల వల్ల విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారని, జాతీయ మానవ హక్కుల కమిషన్ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 886 ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగి 42 మంది విద్యార్థులు మరణించారని సభ దృష్టికి తెచ్చారు. కేంద్ర ప్రభుత్వ UDISE నివేదిక ఆధారంగా రాష్ట్రంలోని 1,859 స్కూళ్లలో కనీసం తాగునీటి సదుపాయం లేదని, 1,752 పాఠశాలల్లో బాలికలకు మరుగుదొడ్లు లేవని, 30 వేలకు పైగా పాఠశాలల్లో 21 వేలకు పైగా బడులు శిథిలావస్థలో ఉన్నాయని లెక్కలతో సహా బయటపెట్టారు.పేద విద్యార్థుల కోసం ఏర్పాటైన బాసర ట్రిపుల్ ఐటీకి ₹250 కోట్లకు గాను కేవలం ₹40 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. అక్కడ 222 మంది ఫ్యాకల్టీకి కేవలం 19 మందే రెగ్యులర్ బోధకులు ఉన్నారని, ఒక్క పూర్తిస్థాయి ప్రొఫెసర్స్ కూడా లేరని దుయ్యబట్టారు. విశ్వవిద్యాలయాల్లో 73 శాతం ఫ్యాకల్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 33 జిల్లాలకు 12 మందే డీఈవోలు, మోడల్ స్కూళ్లలో 97 ప్రిన్సిపాల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులపై కాంగ్రెస్ పాలకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని, విద్యార్థులకు నిరుద్యోగ భృతి, రెండు లక్షల ఉద్యోగాల జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల జీవో 317 సవరణ, స్పౌస్ బదిలీలు, 53 శాతం ఫిట్‌మెంట్‌ను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రైతు కోరుకున్న పనిముట్టు.. నచ్చిన కంపెనీ నుంచే కొనుగోలు చేసుకునేలా యాంత్రీకరణ పథకం

రైతులకు నాణ్యమైన వ్యవసాయ యంత్ర పరికరాలు అందించడంతో పాటు, వారి అవసరాలు, డిమాండ్‌కు అనుగుణంగా యంత్రాలను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.శాసనమండలిలో శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు.

**నాణ్యతకు ప్రాధాన్యత.. పరీక్షించిన యంత్రాలే రైతులకు సరఫరా...**

యాంత్రీకరణ పథకం కింద రైతులకు నాణ్యమైన, ప్రమాణాలు కలిగిన వ్యవసాయ యంత్ర పరికరాలను మాత్రమే అందిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. తయారీదారులు, సరఫరాదారులు అందించే ఉత్పత్తులను ఫార్మ్ మెషినరీ ట్రైనింగ్ అండ్ టెస్టింగ్ ఇన్స్టిట్యూట్ లేదా కేంద్ర వ్యవసాయ శాఖ (DA&FW) ద్వారా గుర్తింపు పొందిన సంస్థల వద్ద పరీక్షించిన తర్వాతనే రైతులకు సరఫరా చేస్తున్నామని తెలిపారు.రైతుల భద్రత, యంత్రాల నాణ్యత, పనితీరు వంటి అంశాల్లో ఎలాంటి రాజీ లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

**గతంలో ఉన్న సమస్యలకు ఇక తావులేదు...**

యాంత్రీకరణ పథకం కింద రైతులకు అందించే పరికరాలు వారు కోరుకున్న విధంగా లభించడం లేదని, సబ్సిడీపై అందించే యంత్రాలకు, మార్కెట్లో లభించే యంత్రాలకు తేడా ఉంటుందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రస్తావించారు. సబ్సిడీ పరికరాలకు ఇచ్చే కొటేషన్ ధరలు, మార్కెట్ ధరల మధ్య వ్యత్యాసం ఉంటోందని పేర్కొన్నారు. డిమాండ్ ఉన్న యంత్రాలను ఎక్కువగా అందించాలని, డ్రోన్లను కూడా అధిక సంఖ్యలో అందించాలని కోరారు.దీనిపై మంత్రి తుమ్మల స్పందిస్తూ, ఎమ్మెల్సీ ప్రస్తావించిన అంశాలు గతంలో ఉన్న పరిస్థితులకు సంబంధించినవని, ప్రస్తుతం ఆ విధానం లేదని స్పష్టం చేశారు. రైతులు తమకు నచ్చిన పనిముట్టును, తమకు నచ్చిన కంపెనీ నుంచి కొనుగోలు చేసుకునే విధంగా ప్రస్తుత యాంత్రీకరణ విధానాన్ని రూపొందించామని తెలిపారు.

**గత ప్రభుత్వం పథకాన్ని నిలిపివేసింది...**

గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను వినియోగించుకోకుండా యాంత్రీకరణ పథకాన్ని నిలిపివేసిందని మంత్రి తుమ్మల తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని యాంత్రీకరణ పథకాన్ని పునరుద్ధరించి తిరిగి అమలులోకి తీసుకొచ్చిందన్నారు.వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడం ద్వారా రైతులపై శారీరక శ్రమ తగ్గడంతో పాటు, సాగు ఖర్చులు తగ్గి, సమయానికి వ్యవసాయ పనులు పూర్తయ్యే అవకాశం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.

**రూ.63.11 కోట్లతో 15,565 యంత్ర పరికరాల సరఫరా...**

2025-26 ఆర్థిక సంవత్సరంలో యాంత్రీకరణ పథకం కోసం ప్రభుత్వం రూ.71 కోట్లు కేటాయించగా, రూ.63.11 కోట్లు ఖర్చు చేసి 15,565 వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులకు సరఫరా చేసినట్లు మంత్రి వివరించారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో యాంత్రీకరణ పథకానికి రూ.147.91 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రైతుల డిమాండ్‌ను అనుగుణంగా, అవసరమైన వ్యవసాయ యంత్ర పరికరాలను యాంత్రీకరణ పథకం కింద సరఫరా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

**చిన్న, సన్నకారు రైతులకు 50 శాతం సబ్సిడీ...**

యాంత్రీకరణ పథకం ద్వారా రైతులకు అందించే పరికరాలపై ప్రభుత్వం గణనీయమైన సబ్సిడీని అందిస్తోందని మంత్రి తెలిపారు. చిన్న, సన్నకారు రైతులు, ఎస్సీ, ఎస్టీ రైతులు, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో వ్యవసాయ యంత్ర పరికరాల కొనుగోలుకు రైతులపై పడే ఆర్థిక భారం తగ్గుతుందని మంత్రి పేర్కొన్నారు.

**ఎంప్యానెల్‌మెంట్‌లో రైతులకు భాగస్వామ్యం...**

రైతులు కోరుకునే విధంగా వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉండేలా ఎంప్యానెల్‌మెంట్ కమిటీలో రైతులకు కూడా భాగస్వామ్యం కల్పించినట్లు మంత్రి తెలిపారు. కమిటీలో శాస్త్రవేత్తలు, టెక్నికల్ ఇంజనీర్లు, అధికారులతో పాటు ఆదర్శ రైతులు, ఎఫ్‌పీవోలు (FPOs) ప్రతినిధులను కూడా భాగస్వాములను చేశామని వివరించారు. రైతుల వాస్తవ అవసరాలు, క్షేత్రస్థాయి పరిస్థితులు, వివిధ ప్రాంతాల్లో సాగు విధానాలను పరిగణనలోకి తీసుకుని యంత్ర పరికరాల ఎంపిక జరిగేలా ఈ విధానం రూపొందించామని తెలిపారు.యాంత్రీకరణ పథకం కింద పరికరాలను సరఫరా చేసేందుకు 444 కంపెనీలు ఎంప్యానెల్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్నాయని మంత్రి వెల్లడించారు. అయితే ప్రతి కంపెనీని ఎంపిక చేయడం జరగదని, నిర్దేశిత ప్రమాణాలను పాటించే కంపెనీలను, కేంద్ర ప్రభుత్వానికి చెందిన సంబంధిత సంస్థలు గుర్తించి ఎంపిక చేసే ప్రమాణాలను అనుసరించే కంపెనీలను మాత్రమే జాబితాలో చేర్చుతామని స్పష్టం చేశారు.దీంతో రైతులకు నాణ్యత లేని లేదా ప్రమాణాలు లేని యంత్ర పరికరాలు అందకుండా చూడటంతో పాటు, నాణ్యమైన ఉత్పత్తులకు ప్రాధాన్యత లభిస్తుందని తెలిపారు.

**రైతుకే పూర్తి స్వేచ్ఛ.. నచ్చిన కంపెనీ నుంచే కొనుగోలు...**

యాంత్రీకరణ పథకంలో రైతుకు కొనుగోలు విషయంలో పూర్తి స్వేచ్ఛ కల్పిస్తున్నామని మంత్రి తుమ్మల తెలిపారు. రైతు తనకు నచ్చిన పనిముట్టును, తనకు నచ్చిన కంపెనీ దగ్గరే కొనుగోలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు.ప్రభుత్వం రైతుల తరఫున ఒక నిర్దిష్ట కంపెనీ నుంచి మాత్రమే యంత్రాన్ని కొనుగోలు చేయాలని నిర్దేశించడం లేదన్నారు. అదేవిధంగా, రైతులు మార్కెట్లో ఉన్న ప్రమాణాలకు అనుగుణమైన తమకు నచ్చిన పరికరాన్ని ఎంపిక చేసుకునే అవకాశం ఉందన్నారు.

**సబ్సిడీ నేరుగా రైతు ఖాతాలోకి...**

యాంత్రీకరణ పథకంలో పారదర్శకతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. రైతులకు అందాల్సిన సబ్సిడీ మొత్తాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తున్నామని చెప్పారు.దళారులకు, మధ్యవర్తులకు అవకాశం లేకుండా రైతుకు నేరుగా ప్రయోజనం అందేలా వ్యవస్థను రూపొందించామని తెలిపారు. రైతు తన అవసరానికి అనుగుణంగా పరికరాన్ని ఎంపిక చేసుకుని కొనుగోలు చేసుకునే అవకాశం ఉండటంతో పాటు, సబ్సిడీ కూడా నేరుగా రైతు ఖాతాలో జమ కావడం ద్వారా పథకం అమలులో పారదర్శకత పెరుగుతుందన్నారు.

**రైతుల డిమాండ్‌కు అనుగుణంగా యంత్రాల సరఫరా...**

రాష్ట్రంలో పంటల సాగు విధానాలు, రైతుల అవసరాలలో ఉండే అసమానతల వలన, యాంత్రీకరణకు ఉన్న డిమాండ్ ప్రాంతాల వారిగా భిన్నంగా ఉంటుందని మంత్రి తెలిపారు. అందువల్ల రైతులకు అవసరం లేని పరికరాలను పెద్ద ఎత్తున సరఫరా చేయడం కాకుండా, రైతుల నుంచి వచ్చే డిమాండ్‌కు అనుగుణంగా అవసరమైన యంత్రాలను అందుబాటులోకి ఉంచుతున్నామని స్పష్టం చేశారు.డ్రోన్లు సహా ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరికరాలకు పెరుగుతున్న డిమాండ్‌ను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటోందన్నారు.

**ఆయిల్‌పామ్ సాగుకు ప్రత్యేక ప్రోత్సాహం...**

రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును కూడా పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని మంత్రి తుమ్మల తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3.50 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు జరుగుతోందని, వచ్చే మూడు సంవత్సరాల్లో మరో 6 లక్షల ఎకరాలను ఆయిల్‌పామ్ సాగులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు అనుగుణంగా రైతులకు అవసరమైన యంత్ర పరికరాలను కూడా యాంత్రీకరణ పథకం కింద అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగులో ప్రపంచ వ్యాప్తంగా వినియోగిస్తున్న అత్యుత్తమ యంత్ర పరికరాలను గుర్తించి, అవసరమైన వాటిని దిగుమతి చేసుకుని రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు.ఈ యంత్ర పరికరాలను ఫ్యాక్టరీ వద్దే రైతులకు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. తద్వారా ఆయిల్‌పామ్ సాగులో యాంత్రీకరణ పెంచి, రైతుల శ్రమను తగ్గించడంతో పాటు ఉత్పాదకతను పెంచేందుకు ఉంటుందని పేర్కొన్నారు.

**రైతు ప్రయోజనమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం..**

వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించడం, రైతుల శ్రమను తగ్గించడం, సాగు ఖర్చులను తగ్గించడం, వ్యవసాయ పనులను సకాలంలో పూర్తి చేయడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు యాంత్రీకరణ కీలకమని మంత్రి తుమ్మల అన్నారు.రైతులకు అవసరమైన పరికరాలను డిమాండ్‌కు అనుగుణంగా అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, నాణ్యత విషయంలో రాజీ పడకుండా, సబ్సిడీని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తూ పారదర్శకమైన, రైతు కేంద్రిత యాంత్రీకరణ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. రైతు ఏ పనిముట్టు కోరుకుంటున్నాడో, ఏ కంపెనీ పరికరం తనకు అనుకూలంగా ఉంటుందో నిర్ణయించుకునే స్వేచ్ఛ రైతుకే ఉండేలా ప్రభుత్వం విధానాలను రూపొందించిందని తెలిపారు. వ్యవసాయ రంగంలో ఆధునిక యాంత్రీకరణను మరింత విస్తరించి, రాష్ట్ర రైతాంగానికి మరింత ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు.

# విద్యే సామాజిక మార్పుకు చోదకశక్తి: సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ విద్యా విధానంపై శాసనసభలో చర్చ జరగడం శుభ పరిణామమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. విద్యా రంగంలో అవసరమైన మార్పులు, సంస్కరణలపై సభ్యులు చేసిన సూచనలు, సలహాలను ప్రభుత్వం పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విద్య, సాగునీటి రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని సీఎం గుర్తుచేశారు. దేశంలో ఏర్పాటైన అనేక విద్యా సంస్థలు నెహ్రూ వేసిన పునాదులపైనే నిర్మితమయ్యాయని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే ప్రస్తుతం ఉన్న అనేక యూనివర్సిటీలు ఏర్పాటయ్యాయని పేర్కొన్నారు.విద్య ఒక్కటే జీవితాల్లో వెలుగును తీసుకువస్తుందని తాను సంపూర్ణంగా విశ్వసిస్తున్నానని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సీపెక్ సర్వేలో సామాజిక వెనుకబాటుతనానికి ఆస్తులు, అంతస్తులు కాకుండా విద్య లేకపోవడమే ప్రధాన కారణమని తేలిందన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ విద్యా విధానంలో అవసరమైన మార్పులపై విస్తృతంగా చర్చించాల్సిన అవసరం ఉందని చెప్పారు.

**నూతన విద్యా విధానానికి విద్యా కమిషన్**

తెలంగాణ నూతన విద్యా విధానాన్ని రూపొందించేందుకు విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. కమిషన్ సమర్పించిన నివేదికను పరిశీలించేందుకు కేకే నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సభ్యులు తమ సూచనలు, సలహాలను కేశవరావుకు అందిస్తే ప్రభుత్వం వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉందన్నారు.జెన్ ఆల్ఫా, జెన్ బీటా తరాలను దృష్టిలో ఉంచుకుని విద్యా విధానాన్ని రూపొందిస్తున్నామని, ప్రపంచంలోని అత్యుత్తమ విద్యా విధానాలు, బెస్ట్ ప్రాక్టీసెస్‌ను తెలంగాణకు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. విద్య కోసం రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం కేటాయించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

**విద్యా బడ్జెట్ రూ.26,647 కోట్లకు పెంపు**

2023-24లో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా శాఖకు రూ.19,093 కోట్లు కేటాయించగా, కాంగ్రెస్ ప్రభుత్వం 2024-25లో రూ.21,292 కోట్లు కేటాయించిందని సీఎం తెలిపారు. 2025-26లో రూ.23,108 కోట్లకు, 2026-27లో రూ.26,647 కోట్లకు పెంచామని వివరించారు. కేవలం మూడేళ్లలో విద్యా శాఖ బడ్జెట్‌ను రూ.7,554 కోట్ల మేర పెంచినట్లు వెల్లడించారు .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 55 రోజుల్లో 10,006 మంది ఉపాధ్యాయుల ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. ఎలాంటి ఆరోపణలకు తావులేకుండా నియామకాలు పూర్తి చేశామని చెప్పారు. గత ప్రభుత్వం పదేళ్లలో కేవలం 7,857 మంది ఉపాధ్యాయులను మాత్రమే నియమించిందని పేర్కొన్నారు.తాను విద్యా శాఖ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 86 వేల మేర పెరిగిందని సీఎం తెలిపారు. ఇది విద్యా శాఖ మంత్రిగా తన పనితీరుకు నిదర్శనమన్నారు. విద్యా శాఖను తానే నిర్వహిస్తున్నానంటే ఆ శాఖకు ప్రభుత్వం ఇస్తున్న చేసుకోవచ్చన్నారు. ముఖ్యమంత్రిగా తాను విద్యా శాఖపై మొత్తం విద్యా వ్యవస్థ సమీక్షకు వస్తుందని చెప్పారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని, ప్రజల తలరాతలను మార్చేది విద్యేనని నమ్మి విద్యా శాఖను తన వద్దే రేవంత్ రెడ్డి అన్నారు.



# రైతు సమస్యల పరిష్కారానికై అసెంబ్లీకి భారీ ట్రాక్టర్ ర్యాలీ

**పాయల్ శంకర్ గారి ఆధ్వర్యంలో బయలుదేరిన ర్యాలీ:**

పాయల్ శంకర్ గారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్ బాబు, రామారావు పవార్ పాటిల్, మరియు పైడి రాకేష్ రెడ్డి కలిసి స్వయంగా ట్రాక్టర్లు నడుపుతూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుండి గన్ పార్క్ వద్ద ఉన్న అమర వీరుల స్థూపం వరకు భారీ ర్యాలీగా బయలుదేరారు. అక్కడి నుండి రైతాంగ డిమాండ్ల ప్లకార్డులతో అసెంబ్లీ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు గేటు వద్దే వారిని అడ్డుకున్నారు. నిరసన తెలపకుండా ప్రజాస్వామ్య బద్ధమైన ఎమ్మెల్యేల హక్కులను కాలరాయడంపై పాయల్ శంకర్ గారి నేతృత్వంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.BJLP డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు మాట్లాడుతూ .."ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల కారణంగా పంటలు నష్టపోయి రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా విజయవంతంగా అమలు చేస్తున్న 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన'ను తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం వల్ల వేలాది మంది రైతులు నష్టపరిహారానికి దూరమవుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ కూడా సంపూర్ణంగా అమలు కాక అరకొరగానే మిగిలిపోయింది. పంట నష్టపరిహారం, సకాలంలో మద్దతు ధర మరియు పూర్తిస్థాయి రుణమాఫీ అందించే వరకు శాసనసభ లోపలా, వెలుపలా బీజేపీ నిరంతరం పోరాడుతుంది." అని స్పష్టం చేసారు.

# స్కాలర్‌షిప్ బకాయిలపై ప్రభుత్వం స్పష్టత

- **పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**
- **సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 11:**

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, దివ్యాంగ విద్యార్థుల విద్యకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ప్రీ–మెట్రిక్, పోస్ట్‌మెట్రిక్, ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లకు సంబంధించి 2014–15 నుంచి 2025–26 వరకు ఉన్న డిమాండ్, మంజూరు, చెల్లింపులు, పెండింగ్ వివరాలను శాసనసభలో మంత్రి అధికారికంగా వెల్లడించారు.ఎంఐఎం శాసనసభా పక్ష నేత శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీతో పాటు శ్రీ అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా, శ్రీ జాఫర్ హుస్సేన్, శ్రీ మహ్మద్ మజీద్ హుస్సేన్, శ్రీ కౌసర్ మొహియుద్దీన్, శ్రీ మీర్ జుల్ఫికార్ అలీ, శ్రీ మహ్మద్ ముబీన్ తదితర ఎమ్మెల్యేలు ఇచ్చిన నోటీసులకు మంత్రి సమాధానమిచ్చారు.ప్రీ–మెట్రిక్, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ (RTF, MTF)కు సంబంధించిన బకాయిలు ప్రభుత్వం విడుదల చేయలేదా? అన్న ప్రశ్నకు “లేదు” అని మంత్రి స్పష్టం చేశారు. అర్హులైన విద్యార్థులకు నిబంధనల మేరకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన అర్హులైన అభ్యర్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ మొత్తాలు విడుదల చేయలేదన్న ప్రశ్నకు కూడా “లేదు” అని సమాధానమిచ్చారు.

### 5–8 తరగతుల ప్రీ–మెట్రిక్‌లో రూ.16.27 కోట్ల బకాయి

2014–15 నుంచి 2025–26 వరకు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల పరిధిలో 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ప్రీ–మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు 6,62,257 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారని మంత్రి వివరించారు. మొత్తం డిమాండ్ రూ.82.32 కోట్లు కాగా, 5,99,706 దరఖాస్తులకు రూ.74.52 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.ఇందులో 4,67,661 దరఖాస్తులకు రూ.58.25 కోట్లు చెల్లించగా, 1,32,045 దరఖాస్తులకు సంబంధించి రూ.16.27 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రి వెల్లడించారు.

### 9, 10 తరగతుల ప్రీ–మెట్రిక్‌లో రూ.16.12 కోట్ల బకాయి

ఇదే కాలంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలకు సంబంధించి 9, 10 తరగతుల ప్రీ–మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు 7,06,939 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారని తెలిపారు. మొత్తం డిమాండ్ రూ.166.44 కోట్లు కాగా, 4,02,225 దరఖాస్తులకు రూ.104.27 కోట్లు మంజూరయ్యాయని వివరించారు.ఇందులో 3,55,247 దరఖాస్తులకు రూ.88.15 కోట్లు చెల్లించగా, 46,958 దరఖాస్తులకు సంబంధించి రూ.16.12 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రి పేర్కొన్నారు.

### పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లలో రూ.8,591.63 కోట్ల బకాయిలు

2014–15 నుంచి 2025–26 వరకు ఎస్సీ అభివృద్ధి, ఎస్టీ సంక్షేమం, బీసీ సంక్షేమం, మైనార్టీ సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమ శాఖలకు సంబంధించి పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కింద 1,36,33,189 దరఖాస్తులు ధ్రువీక రించబడ్డాయని మంత్రి తెలిపారు.వీటికి సంబంధించిన ధ్రువీకరించిన డిమాండ్ రూ.27,162.59 కోట్లు కాగా, ఇప్పటివరకు రూ.18,570.97 కోట్లు చెల్లించినట్లు వివరించారు. ఇంకా రూ.8,591.63 కోట్లు చెల్లించాల్సి ఉందని మంత్రి వెల్లడించారు.

### 2025–26లో శాఖల వారీగా పరిస్థితి

2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎస్సీ అభివృద్ధి శాఖలో రూ.605.26 కోట్ల డిమాండ్‌కు రూ.57.58 కోట్లు చెల్లించగా, రూ.547.68 కోట్లు బకాయిగా ఉన్నట్లు మంత్రి తెలిపారు.ఎస్టీ సంక్షేమ శాఖలో రూ.278.70 కోట్ల డిమాండ్‌కు రూ.82.90 కోట్లు చెల్లించగా, రూ.195.79 కోట్లు బకాయి ఉన్నట్లు పేర్కొన్నారు.బీసీ సంక్షేమ శాఖలో రూ.922.92 కోట్ల డిమాండ్‌కు రూ.31.06 కోట్లు చెల్లించగా, రూ.891.85 కోట్లు చెల్లించాల్సి ఉందని వివరించారు.ఈబీసీ విభాగంలో రూ.134.71 కోట్ల డిమాండ్‌కు రూ.2.27 కోట్లు చెల్లించగా, రూ.132.44 కోట్లు బకాయిగా ఉన్నాయని తెలిపారు.మైనార్టీ సంక్షేమ శాఖలో రూ.251.86 కోట్ల డిమాండ్ ఉండగా, ఇప్పటివరకు చెల్లింపు జరగకపోవడంతో మొత్తం రూ.251.86 కోట్లు బకాయిగా నమోదైనట్లు మంత్రి వెల్లడించారు.

### 2019–20 నుంచి పెరిగిన పోస్ట్‌మెట్రిక్ బకాయిలు

పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల గణాంకాల ప్రకారం 2014–15 నుంచి 2018–19 వరకు ధ్రువీకరించబడిన డిమాండ్‌కు సంబంధించిన చెల్లింపులు పూర్తయినట్లు రికార్డులు చూపిస్తున్నాయని మంత్రి తెలిపారు.2019–20లో రూ.2,407.65 కోట్ల డిమాండ్‌కు రూ.2,368.15 కోట్లు చెల్లించగా, రూ.39.50 కోట్లు బకాయిగా ఉన్నాయి. 2020–21లో బకాయి రూ.201.10 కోట్లు, 2021–22లో రూ.908.58 కోట్లు, 2022–23లో రూ.1,928.69 కోట్లు, 2023–24లో రూ.1,609.12 కోట్లు, 2024–25లో రూ.1,884.99 కోట్లు, 2025–26లో రూ.2,019.65 కోట్లు ఉన్నట్లు మంత్రి వివరించారు.

### ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లలో రూ.196.45 కోట్ల బకాయి

2014–15 నుంచి 2025–26 వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాలకు చెందిన ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లకు సంబంధించి 10,008 దరఖాస్తులు ధ్రువీ కరించబడ్డాయని మంత్రి తెలిపారు. వీటి మొత్తం డిమాండ్ రూ.1,909.62 కోట్లు కాగా, 9,986 దరఖాస్తులకు రూ.1,851.28 కోట్లు ఆమోదించబడ్డాయని వివరించారు.ఇప్పటివరకు 9,124 దరఖాస్తులకు రూ.1,654.82 కోట్లు చెల్లించగా, మంజూరైనప్పటికీ చెల్లించాల్సి ఉన్న 862 దరఖాస్తులకు సంబంధించి రూ.196.45 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రి శాసన సభకు వెల్లడించారు.2025–26లో ఎస్సీ విభాగానికి సంబంధించి 150 దరఖాస్తులకు రూ.30.68 కోట్ల డిమాండ్ ఉండగా, రూ.22.32 కోట్లు ఆమోదమైనప్పటికీ చెల్లింపు జరగలేదని గణాంకాల్లో పేర్కొన్నట్లు మంత్రి అడ్లూరి తెలిపారు.

### నాలుగు విభాగాల్లో రూ.8,820.47 కోట్ల బకాయి

ప్రభుత్వం శాసనసభకు సమర్పించిన అనుబంధాలు–I, II, III, IVలోని గణాంకాలను సమీకరించగా ప్రీ–మెట్రిక్, పోస్ట్‌మెట్రిక్, ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లకు సంబంధించి మొత్తం రూ.8,820.47 కోట్ల మేర చెల్లించాల్సిన బకాయి ఉన్నట్లు మంత్రి వెల్లడించారు.

- **ప్రీ–మెట్రిక్ (5–8 తరగతులు) –– రూ.16.27 కోట్లు**
- **ప్రీ–మెట్రిక్ (9–10 తరగతులు) –– రూ.16.12 కోట్లు**
- **పోస్ట్‌మెట్రిక్ –– రూ.8,591.63 కోట్లు**
- **ఓవర్సీస్ స్కాలర్‌షిప్ –– రూ.196.45 కోట్లు**

### విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఆర్థిక శాఖ సహకారంతో విద్యార్థుల సంక్షేమానికి అవసరమైన నిధుల విడుదలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యతా క్రమంలో నిధులు సమకూరుస్తూ, పెండింగ్ చెల్లింపులను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలు పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేందుకు కీలకమైన ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని



మంత్రి వివరించారు. ఒక్క విద్యార్థి కూడా ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకూడదన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలను విస్తరించడంతో పాటు, ప్రతిభావంతులైన విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు కూడా ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక సాధికారత సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లకు సంబంధించిన డిమాండ్, మంజూరు, చెల్లింపులు, పెండింగ్ వివరాలను శాసనసభకు అధికారికంగా వెల్లడించడం ద్వారా ప్రభుత్వం తన పారదర్శకత, జవాబుదారీతనాన్ని చాటిందని మంత్రి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థుల విద్యాభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి కేవలం సంక్షేమ కార్యక్రమం కాదని, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, సాధికారతకు అది పునాది అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. పేద విద్యార్థుల భవిష్యత్తుకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారకుండా, వారికి విద్య ద్వారా మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

### బీసీల జనాభా లెక్కలు తేల్చాలి..

## కులగణన చేపట్టాలి: మంత్రి వాకిటి శ్రీహరి

- **బీసీల రిజర్వేషన్లు దానం కాదు.. హక్కు, సామాజిక న్యాయం కోసం దశాబ్దాల పోరాట ఫలితం**
- **కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎందుకు బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయలేదు: మంత్రి వాకిటి శ్రీహరి**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 11:**



దేశవ్యాప్తంగా బీసీల జనాభా, సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన గణాంకాలు అందుబాటులోకి రావాలంటే కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బీసీల కులగణనను తప్పనిసరిగా చేపట్టాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు & క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి డిమాండ్ చేశారు. శుక్రవారం అసెంబ్లీలో కులగణనపై జరిగిన చర్చలో మంత్రి మాట్లాడారు.బీసీలకు రిజర్వేషన్లు ఎవరో ఇచ్చిన దానం కాదని, అది బీసీల హక్కు, సామాజిక న్యాయం కోసం దశాబ్దాలుగా సాగిన పోరాటం ఫలితమని మంత్రి స్పష్టం చేశారు.1953లో అప్పటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వం కాకా కాలేల్కర్ కమిషన్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. అనంతరం 1979లో బి.పి. మండల్ కమిషన్ ఏర్పడి దేశవ్యాప్తంగా బీసీల సామాజిక, విద్యా వెనుకబాటుతనాన్ని అధ్యయనం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఓబీసీ లకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మండల్ కమిషన్ సిఫార్సు చేసిందని, 1990లో ఆ సిఫార్సుల అమలుకు కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసిందని గుర్తు చేశారు.1992లో ఇంద్రా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు ఓబీసీ రిజర్వేషన్లకు సంబంధించి కీలకమైన మార్గదర్శకాలు ఇచ్చిందన్నారు. 1993లో జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (NCBC) ఏర్పడిందని, 2018లో 102వ రాజ్యాంగ సవరణ ద్వారా దానికి రాజ్యాంగ హోదా లభించిందని తెలిపారు. ఓబీసీ రిజర్వేషన్ల ప్రయోజనాలు అన్ని వర్గాలకు సమానంగా అందుతున్నాయా అనే అంశాన్ని పరిశీలించేందుకు జస్టిస్ రోహిణి కమిషన్‌ను కూడా కేంద్రం ఏర్పాటు చేసిందన్నారు.తెలంగాణలో సమగ్ర కుల సర్వే చారిత్రక నిర్ణయం–మంత్రి వాకిటి శ్రీహరి .తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల సర్వే సామాజిక న్యాయానికి పునాది అని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.ఎవరు ఎంతమంది ఉన్నారు? వారి సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితి ఏమిటి? ప్రభుత్వ ఉద్యోగాల్లో వారి ప్రాతినిధ్యం ఎంత? రాజకీయంగా వారి వాటా ఎంత? అనే అంశాలను డేటా ఆధారంగా తెలుసుకునేందుకు సమగ్ర కుల సర్వే నిర్వహించామని తెలిపారు.“ఇది కేవలం ఒక సర్వే కాదు.. సామాజిక న్యాయానికి పునాది. బీసీల హక్కులకు బలమైన ఆధారం” అని మంత్రి పేర్కొన్నారు.“జితేనీ ఆబాదీ.. ఉత్నా హక్” రాహుల్ గాంధీ నినాదంతో ముందుకుసాగుతున్నాం–మంత్రి వాకిటి శ్రీహరిరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కలలు కన్నది సామాజిక సమానత్వమని మంత్రి అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన “జితేనీ ఆబాదీ, ఉత్నా హక్” నినాదం సామాజిక న్యాయానికి దిశానిర్దేశం చేస్తోందన్నారు.జనాభాలో ఎంత వాటా ఉంటే అవకాశాలు, అధికారంలో అంత వాటా ఉండాలనే స్ఫూర్తితో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.కేంద్రంలో పన్నెండేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బీసీల జనాభా లెక్కలు తేల్చడానికి ఎందుకు వెనుకడుగు వేస్తోందని మంత్రి ప్రశ్నించారు.“బీసీలు ఎంతమంది ఉన్నారో తెలియకుండా వారికి ఎంత వాటా ఇవ్వాలో ఎలా నిర్ణయిస్తారు? డేటా లేకుండా సామాజిక న్యాయం ఎలా సాధ్యం?” అని ప్రశ్నించారు.బీసీలకు న్యాయం చేయాలంటే ముందుగా వారి జనాభా, సామా జిక, విద్యా, ఆర్థిక పరిస్థితులపై ఖచ్చితమైన గణాంకాలు అవసరమని అన్నా రు.“కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బీసీల కులగణనను స్పష్టంగా చేర్చా లి. బీసీలను లెక్కించాలి.. బీసీలకు న్యాయం చేయాలి” అని మంత్రి వాకిటి శ్రీహరి డిమాండ్ చేశారు.“కులగణన చేయండి.. సామాజిక న్యాయాన్ని బలోపేతం చేయండి” అని ఆయన కేంద్ర ప్రభుత్వానికి పిలుపునిచ్చారు.

## కో ఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్ జెండర్లు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 11:**

రాష్ట్రం లో క్యూర్ పరిధి వెలుపల ఉన్న 9 మున్సిపల్ కార్పొరేషన్లలో కో ఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్ జెండర్లను నియమించనున్నట్టు శాసనసభలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రతి కార్పోరేషన్ లో ఒకరిని ఎంపిక చేస్తామని తెలిపారు. తెలంగాణా మున్సిపల్ చట్టం–2019 కి సవరణ కోరుతూ .

ఈ మేరకు ఆయన బిల్లు ప్రవేశపెట్టారు. సామాజికంగా వివక్ష ఎదుర్కొంటున్న ట్రాన్స్ జెండర్లను ప్రధాన స్రవంతిలో కి తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి పలు కార్యక్రమాలు చేపట్టారని వివరించారు.

## ఆదిలాబాద్‌లో ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేయాలి

- **ఐటీ టవర్స్‌ను వెంటనే ప్రారంభించాలి: ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్**
- **ఉన్నత విద్యను చేరువ చేయండి**
- **350 కిలోమీటర్ల ప్రయాణ భారం తగ్గేలా ఆదిలాబాద్‌లో వెంటనే ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలి.**
- **ఐటీ కేవలం హైదరాబాద్‌కేనా?: నిర్మించిన ఐటీ టవర్‌ను వెంటనే ప్రారంభించి స్థానిక యువతకు అవకాశాలివ్వాలి.**
- **రాయితీలు & T-Hub సేవలు: ఆదిలాబాద్‌కు చిన్న ఐటీ కంపెనీలను ఆకర్షించేలా రాయితీలు ఇవ్వాలి; T-Hub విస్తరించాలి.**
- **డేటా సెంటర్ల ఏర్పాటుకు పర్ఫెక్ట్ లొకేషన్: విస్తారమైన నీటి వనరులున్న ఆదిలాబాద్‌లో డేటా సెంటర్లు ఏర్పాటు చేయాలి.**
- **ఎయిర్‌పోర్ట్ & ఇండస్ట్రియల్ క్యారిడార్: ఆదిలాబాద్ భవిష్యత్ అభివృద్ధికి విమానాశ్రయం, పారిశ్రామిక క్యారిడార్లు కీలకం - ఎమ్మెల్యే పాయల్ శంకర్.**

**వెలుతురు హైదరాబాద్ / ఆదిలాబాద్ సెప్టెంబర్ 11:**

ఐటి రంగాన్ని కేవలం హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు విస్తరించాలని, అందులో భాగంగానే ఆదిలాబాద్‌లోనే ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేయడంతో పాటు నిర్మించిన ఐటీ టవర్‌ను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని ఆదిలాబాద్ శాసనసభ్యులు, బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శ్రీ పాయల్ శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### ప్రెస్ నోట్ ముఖ్యాంశాలు & కీలక డిమాండ్లు:

**ఆదిలాబాద్‌లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేయాలి:**

ఆదిలాబాద్ జిల్లాకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్య లేదా ఇంజనీరింగ్ అభ్యసించాలంటే దాదాపు 350 కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రధాన నగరాలకు వెళ్లాల్సి వ స్తోందని, దీనివల్ల గ్రామీణ , పేద విద్యార్థులకు ఎంతో భారం ,కష్టతరంగా మారిందని ఎమ్మెల్యే వివరించారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చిన్న , మధ్యతరహా ఐటీ కంపెనీలకు ప్రత్యేక రాయితీలు ప్రకటించాలని, టీ–హబ్ తో ఆదిలాబాద్ కేంద్రంగా అనుసంధానం చేసి ఐటీ సేవలు అందించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.కాబట్టి స్థానికంగానే నాణ్యమైన సాంకేతిక విద్యనందించేందుకు తక్షణమే ఆదిలాబాద్‌లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.



**ఐటీ టవర్ ప్రారంభం & మౌలిక సదుపాయాల కల్పన:**

ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ఆదిలాబాద్ ఐటీ టవర్‌ను కాలయాపన చేయకుండా వెంటనే ప్రారంభించాలని కోరారు. కేవలం అద్దాల మేడల లాంటి భవనాలు నిర్మిస్తే సరిపోదని, వాటికి తగిన అత్యాధునిక మౌలిక సదుపాయాలు, ప్రత్యేక ప్రోత్సాహకాలు మరియు రాయితీలు కల్పిస్తేనే వెనుకబడిన ఆదిలాబాద్‌లో ఐటీ రంగాభివృద్ధి సాధ్యపడుతుందని స్పష్టం చేశారు.

**చిన్న కంపెనీలకు ప్రోత్సాహకాలు & T-Hub అనుసంధానం:**

స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చిన్న , మధ్యతరహా ఐటీ కంపెనీలకు ప్రత్యేక రాయితీలు ప్రకటించాలని, టీ–హబ్ తో ఆదిలాబాద్ కేంద్రంగా అనుసంధానం చేసి ఐటీ సేవలు అందించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

**డేటా సెంటర్ల ఏర్పాటుకు అనుకూల వాతావరణం:**

ఆదిలాబాద్ జిల్లాలో పుష్కలమైన నీటి వనరులు లభ్యమవుతున్నాయని, డేటా సెంటర్ల నిర్వహణకు నీటి అవసరం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఇక్కడ డేటా సెంటర్లను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. గూగుల్ క్లౌడ్ (Google Cloud) వంటి బహుళ జాతీయ సంస్థలు రాష్ట్రంలో సేవలు విస్తరించేందుకు ముందుకు రావడం శుభపరిణామమని, ఈ తరహా ప్రాజెక్టులను ఆదిలాబాద్ లాంటి ప్రాంతాలకు మళ్లించాలని పేర్కొన్నారు.

**కేంద్ర-రాష్ట్ర సహకారంతో అభివృద్ధి శకం:**

కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి సహాయ సహకారాలతో ఆదిలాబాద్ ప్రాంతం ఇప్పుడిప్పుడే సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని పాయల్ శంకర్ తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చిన్న , మధ్యతరహా ఐటీ కంపెనీలకు ప్రత్యేక రాయితీలు ప్రకటించాలని, టీ–హబ్ తో ఆదిలాబాద్ కేంద్రంగా అనుసంధానం చేసి ఐటీ సేవలు అందించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రాబోయే రోజుల్లో విమానాశ్రయం (Airport) మరియు పారిశ్రామిక క్యారిడార్ (Industrial Corridor) రాకతో ఆదిలాబాద్ జిల్లా ఆర్థిక సముపార్జనలో మరియు ఐటీ రంగంలో గొప్ప మైలురాయిని చేరుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# అటవీ సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- **ఫ్రంట్‌లైన్ సిబ్బందికి ఆయుధాల కోసం రూ.4.095 కోట్ల ప్రతిపాదనలు**
- **ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇచ్చే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది**
- **1,516 ఉద్యోగాల భర్తీ- కొనసాగుతున్న ప్రక్రియ**
- **అటవీ అమరవీరుల త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి: మంత్రి జూపల్లి కృష్ణారావు**
- **అటవీ అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, వైరా ఎమ్మెల్యే బానోత్ రాందాస్ నాయక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, పీసీసీఎఫ్ (HoFF) వినయకుమార్**






**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 11:**
అడవులు, వన్యప్రాణుల సంరక్షణలో ప్రాణాలను పణంగా పెడుతున్న అటవీ సిబ్బంది భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అటవీ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని అటవీ సంరక్షణను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నెహ్రూ జూలాజికల్ పార్క్ స్మారక చిహ్నం వద్ద మంత్రి జూపల్లి కృష్ణారావు , అధికారులు, సిబ్బంది పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, పీసీసీఎఫ్ (HoFF) వినయకుమార్, పీసీసీఎఫ్ (డెవలప్మెంట్) రత్నాకర్ జోహరి, టీజీఎఫ్డీసీ– వీసీ అండ్ ఎండీ సునీతా భగవత్, ఇతర అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, రిటైర్డ్ అధికారులు పాల్గొన్నారు. వన్య ప్రాణుల వేట కోసం అమర్చిన విద్యుత్ వైర్లు తగిలి మరణించిన చెరువుసింగారం వెస్ట్ బీట్ ఆఫీసర్ బానోత్ నవీన్ కుటుంబానికి రూ. 30 లక్షల చెక్కును అందించారు. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

**అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ..**

అటవీ రక్షణకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. అటవీ నేరాలు, కలప అక్రమ రవాణా, అటవీ ఆక్రమణలు, వన్యప్రాణుల వేటను అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో నిరంతర చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.అటవీశాఖను బలోపేతం చేయడానికి 1,393 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు (ఎఫ్‌బీవోలు), 15 ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు (ఎఫ్ఆర్వోలు), 18 అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (ఏసీఎఫ్‌లు), ఇతర కేటగిరీల్లో కలిపి మొత్తం 1,516 ఉద్యోగాల నియామకాలకు ప్రభుత్వం అనుమతిచ్చిందని తెలిపారు. భర్తీ ప్రక్రియ కొనసాగుతోందన్నారు.2014 నుంచి జూలై 2026 వరకు 1,06,685 ఓఆర్ (Offence Report) కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వీటిలో రూ.55.99 కోట్ల విలువైన కలపకు సంబంధించిన కేసులు ఉన్నాయని, రూ.160.75 కోట్ల కంపౌండింగ్ ఫీజు వసూలు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసులకు సంబంధించి 19,482 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.అదనంగా 31,523 యూడీఓఆర్ (Undetected Forest Offence Report) కేసులు నమోదు చేసి, రూ.70.72 కోట్ల విలువైన కలపను స్వాధీనం చేసుకుని కలప డిపోలకు తరలించినట్లు తెలిపారు. 11,824 అటవీ ఆక్రమణ కేసులు కూడా నమోదయ్యాయని వెల్లడించారు.

**ఫ్రంట్‌లైన్ సిబ్బందికి ఆయుధాల ప్రతిపాదన**

అటవీ రక్షణ విధుల్లో ఉన్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఫ్రంట్‌లైన్ సిబ్బందికి ఆయుధాలు అందించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు మంత్రి తెలిపారు. అటవీ ఆక్రమణలు, కలప అక్రమ రవాణా, వన్యప్రాణుల వేట, ఇతర వ్యవస్థీకృత అటవీ నేరాలను అరికట్టడంతో పాటు సిబ్బంది వ్యక్తిగత భద్రతకు ఆయుధాలు అవసరమని పేర్కొన్నారు.ఫ్రంట్‌లైన్ సిబ్బందికి ఆయుధాలు, మందుగుండు సామాగ్రి అందించేందుకు రూ.4.095 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు ప్రస్తుతం ప్రభుత్వ స్థాయిలో పరిశీలనలో ఉన్నాయని వెల్లడించారు. సిబ్బందికి రక్షణ కల్పించడంతో పాటు కమ్యూనికేషన్, వాహనాలు, సాంకేతిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇచ్చే అంశం కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉందని ఈ సందర్భంగా చెప్పారు. అటవీ సంరక్షణలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న ప్రతి అటవీ అధికారి, ప్రతి ఫ్రంట్‌లైన్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. అటవీ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ అటవీ సంపదను మరింత బలోపేతం చేయాలని, వన్యప్రాణులకు సురక్షితమైన ఆవాసాలు కల్పించాలని, ప్రజలకు–ప్రకృతికి మధ్య సమతుల్యత సాధిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ నక్షత్ర మాల విరమణ







- **27 రోజుల నక్షత్ర దీక్షను పూర్తి చేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు**
- **రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్న మంత్రి**

**హనుమకొండ జిల్లా వెలుతురు సెప్టెంబర్ 11:**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 27 రోజుల పాటు చేపట్టిన నక్షత్ర దీక్షను భక్తిశ్రద్ధలతో పూర్తి చేసి నక్షత్ర మాల విరమణ చేశారు.నేడు ఇరుముడితో కొత్తకొండ కొండపైకి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ శ్రీ వీరభద్రస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి సన్నిధిలో నక్షత్ర మాల విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ వీరభద్రస్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఎలాంటి అవరోధాలు లేకుండా విజయవంతంగా కొనసాగాలని, రాష్ట్ర ప్రజల జీవితాల్లో మరింత సంతోషం, అభివృద్ధి, సంక్షేమం వెల్లివిరియాలని స్వామివారిని వేడుకున్నట్లు మంత్రి తెలిపారు.27 రోజుల పాటు నక్షత్ర మాలను ధరించి దీక్షను పూర్తి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు మంత్రిని కలిసి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, అర్చకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## విద్య, జాతీయ సమైక్యతలో భారతీయ భాషలదే కీలక పాత్ర

- **హిందీతో పాటు అన్ని భారతీయ భాషలను గౌరవించి, ప్రోత్సహించాలి: డా. వి. బాలకిష్ట రెడ్డి**




**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 11:**
విద్యాభివృద్ధి, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, జాతీయ సమైక్యతలో భాషలు కీలక పాత్ర పోషిస్తాయని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (TGCHE) ఛైర్మన్ ప్రొఫెసర్ (డా.) వి. బాలకిష్ట రెడ్డి అన్నారు. హిందీతో పాటు అన్ని భారతీయ భాషలను గౌరవిస్తూ, పరిరక్షిస్తూ, ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని కాన్హా శాంతి వనంలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన జాతీయ సేవా పథకం (NSS) డైరెక్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒకరోజు అధికార భాషా సదస్సుకు ప్రొఫెసర్ డా. బాలకిష్ట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సదస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అధికారిక సమాచార వ్యవస్థలో హిందీకి ముఖ్యమైన స్థానం ఉందని, అయితే భారతదేశ అసలైన బలం దాని సంపన్నమైన భాషా వైవిధ్యంలోనే ఉందని అన్నారు. హిందీ భాష అభివృద్ధితో పాటు దేశంలోని అన్ని భారతీయ భాషల పరిరక్షణ, ప్రోత్సాహం సమాంతరంగా కొనసాగాలని స్పష్టం చేశారు.భాషలు కేవలం సమాచార మార్పిడి సాధనాలు మాత్రమే కాదని, ఆయా సమాజాల జ్ఞానం, చరిత్ర, సంప్రదాయాలు, విలువలు, మేధో వారసత్వానికి ప్రతిబింబాలని బాలకిష్ట రెడ్డి పేర్కొన్నారు. ప్రతి భారతీయ భాష దేశ సమష్టి గుర్తింపును, జ్ఞాన వ్యవస్థను మరింత సుసంపన్నం చేస్తుందని అన్నారు.విద్యార్థులు, యువత బహుళ భారతీయ భాషలను నేర్చుకోవడంతో పాటు ఇంగ్లీష్, ఇతర అంతర్జాతీయ భాషల్లోనూ ప్రావీణ్యం సాధించేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. బహుభాషా పరిజ్ఞానం విద్యార్థుల్లో విస్తృత దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు దేశంలోని భిన్న సంస్కృతులు, సంప్రదాయాల మధ్య అవగాహనను బలోపేతం చేస్తుందని తెలిపారు.కార్యక్రమంలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ జాతీయ సేవా పథకం డైరెక్టరేట్ యువజన అధికారి శ్రీమతి సంస్కృతి శాస్త్రి స్వాగత ప్రసంగం చేసి సదస్సు ఉద్దేశాలు, కార్యక్రమాలపై అవలోకనం అందించారు. హైదరాబాద్‌లోని ది ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (EFLU) వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్. నాగరాజు, హైదరాబాద్ ప్రాంతీయ సంచాలకులు ఆర్. సైదా తదితరులు సదస్సులో ప్రసంగించారు.



## సెప్టెంబర్ 17తెలంగాణ విమోచన దినోత్సవంను అధికారికంగా నిర్వహించాలి

- **విమోచన దినోత్సవం నిర్వహణపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదు.**
- **కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం పేరిట రాజకీయాలు చేస్తుంది**
- **బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి**



**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 11:**
. తెలంగాణ ప్రజలకు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కల్పించేందుకు సాగిన చారిత్రక పోరాటం, తెలంగాణకు అసలైన స్వాతంత్రం లభించిన సెప్టెంబర్ 17 ను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించే పరిస్థితుల్లో లేదని, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాల్సిన కాంగ్రెస్ సర్కార్ , ప్రజా పాలన దినోత్సవం పేరిట రాజకీయాలు చేయడం మానుకొని, అధికారికంగా విమోచన దినోత్సవం నిర్వహించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మాన కొండూరు మండల కేంద్రంలో జరిగిన నియోజకవర్గస్థాయి మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి పై వ్యాఖ్యలు చేశారు. భారతదేశ సమైక్యత కోసం ఉక్కు సంకల్పంతో కృషి చేసిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో చేపట్టిన చర్యల ఫలితంగా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని గుర్తు చేశారు. తెలంగాణ విముక్తి కోసం రజాకార్ల దౌర్జన్యాలకు ఎదురొడ్డి, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వేలాది మంది వీరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావు నాయకత్వంలో పోరాడిన కార్యకర్తలు, గ్రామీణ ప్రాంతాల్లో నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన సామాన్య ప్రజలు తెలంగాణ విమోచన చరిత్రలో తెలిపారు.మహనీయుల తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని, సెప్టెంబర్ 17ను 'ప్రజా పాలన దినోత్సవం' కాకుండా అధికారికంగా 'తెలంగాణ విమోచన దినోత్సవం'గా రాష్ట్ర వ్యా ప్తంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన చరిత్ర ను మరుగునపరిచే ప్రయత్నాలను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని, ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపా ధ్యక్షులు రంగు భాస్కరాచారి, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, జిల్లా నాయకులు అప్పని తిరుపతి, బూట్ల శ్రీనివాస్, దూలం కిరణ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి భాషబోయిన ప్రదీప్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు మీసా రమణయ్య, తిమ్మాపూర్ బీజేవైఎం మండల అధ్యక్షులు అరుణ్, బీజేవైఎం నాయకులు మర్రి ఆంజనేయులు పాల్గొన్నారు.

# వైస్ చైర్‌పర్సన్‌కు గౌరవం లేదా?

- కమిషనర్ తీరుపై శ్వేతా పాండురంగారెడ్డి తీవ్ర ఆగ్రహం
- సింగాపురం, బుల్కాపురంలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**శంకర్‌పల్లి, వెలుతురు సెప్టెంబర్ 11 :**



మున్సిపాలిటీలో ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం, ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పాలనలో పారదర్శకత పాటించాలని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శ్వేతా పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ తనకు కనీస గౌరవం, ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆమె ఆరోపించారు. మున్సిపాలిటీకి సంబంధించిన ముఖ్యమైన అంశాలు, నిర్ణయాలపై తనకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వైస్ చైర్‌పర్సన్‌గా ఉన్న తనను అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని ఆమె అన్నారు. తాను మహిళా ప్రజాప్రతినిధిని కావడం వల్లే చులకనగా చూస్తున్నారా అనే అనుమానం కలుగుతోందని పేర్కొన్నారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధిగా మున్సిపల్ వ్యవహారాల్లో తనకు సమాచారం, గౌరవం, ప్రోటోకాల్ కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

### నా ప్రమేయం లేకుండా నిర్ణయాలా?

మున్సిపాలిటీకి సంబంధించిన ముఖ్యమైన విషయాల్లో తనకు సమాచారం ఇవ్వకుండా అధికారులు సొంతంగా నిర్ణయాలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని శ్వేతా పాండురంగారెడ్డి ప్రశ్నించారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతోనే స్థానిక సంస్థల పాలన సాగాలని, ఏకపక్ష నిర్ణయాలకు తావు ఉండకూడదని స్పష్టం చేశారు. మున్సిపల్ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని అన్నారు.

### అక్రమ నిర్మాణాలపై ఎందుకు చర్యలు లేవు?

సింగాపురం, బుల్కాపురం ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, అయినప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆమె ప్రశ్నించారు. ఆయా నిర్మాణాలకు అనుమతులు ఎవరు ఇచ్చారు? అనుమతులు ఉంటే ఏ నిబంధనల ప్రకారం మంజూరు చేశారు? అనుమతులు లేకుండా నిర్మాణాలు కొనసాగుతున్నట్లయితే వాటిని అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని నిలదీశారు.మున్సిపల్ పరిధిలో నిర్మాణాల విషయంలో నిబంధనలు అందరికీ సమానంగా అమలు చేయాలని, అధికారుల నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ నిర్మాణాలపై వచ్చిన ఫిర్యాదులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.

### ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటా

అధికారుల నిర్లక్ష్యాన్ని ఇకపై చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని వైస్ చైర్‌పర్సన్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు, మున్సిపల్ పాలనలో చోటు చేసుకుంటున్న అంశాలపై ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటానన్నారు. మున్సిపాలిటీలో ప్రజాప్రతినిధులకు తగిన ప్రాధాన్యత కల్పించడంతో పాటు నిబంధనల ప్రకారం ప్రోటోకాల్ పాటించాలని కోరారు.సింగాపురం, బుల్కాపురం ప్రాంతాల్లోని అక్రమ నిర్మాణాలు, అధికారుల తీరుపై ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించి సమగ్ర విచారణ చేపట్టాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని శ్వేతా పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పథకాలు, సంస్థాగత రుణాలు అర్హులైన వారికి చేరేలా సమన్వయంతో పనిచేయాలి:

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 11:**




రంగారెడ్డి జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (LDM) శ్రీ సుశీల్ కుమార్ కె.పి. ఆధ్వర్యంలో 2026–27 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికానికి సంబంధించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (DCC) సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీ సి. నారాయణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా అధికారులు, బ్యాంకర్లు, NABARD మరియు RBI ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సంస్థాగత రుణాలు అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో చేరేలా సంబంధిత శాఖలు, బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల (SHG) సభ్యులు, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి, జీవనోపాధి అవకాశాలను పెంపొందించేలా ఇప్పటికే అమలులో ఉన్న MSME పథకాలను సమన్వయం చేస్తూ హైబ్రిడ్ పథకం రూపొందించేందుకు LDM, PD-DRDA చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అర్హత కలిగిన పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యకు అవకాశం కల్పించే దిశగా విద్యా రుణాల మంజూరుపై బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి బ్యాంకింగ్ సేవలు, రుణ సదుపాయాలు అందేలా బ్యాంకర్లు చొరవ చూపాలని తెలిపారు .జిల్లా కలెక్టర్ సూచించిన కార్యక్రమాల అమలుకు అన్ని బ్యాంకులు పూర్తి సహకారం అందించాలని, సంస్థాగత రుణాలు సరైన మరియు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా సమన్వయంతో పనిచేయాలని LDM రంగారెడ్డి శ్రీ సుశీల్‌కుమార్ కె.పి. బ్యాంకర్లను కోరారు.సమావేశంలో NABARD, RBI ప్రతినిధులు సమగ్ర అభివృద్ధి, ఆర్థిక సమ్మిళితం (Financial Inclusion), వెనుకబడిన వర్గాలకు రుణ సదుపాయాల విస్తరణ, క్రెడిట్ డెలివరీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు.జిల్లా సమగ్ర అభివృద్ధి, ఆర్థిక సాధికారత, సమ్మిళిత వృద్ధి సాధనకు అన్ని శాఖలు, బ్యాంకులు, సంబంధిత సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

# విత్తన గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం!

- శంకర్పల్లిలో 'గ్రీన్ ఇండియా ఛాలెంజ్ - హరితసేన' ఆధ్వర్యంలో విత్తన గణేశుడి ప్రతిమల పంపిణీ

**శంకర్పల్లి, వెలుతురు సెప్టెంబర్ 11 :**



వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా శంకర్పల్లి మండలంలో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మాజీ రాజ్యసభ సభ్యులు శ్రీ జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు ప్రారంభమైన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ – హరితసేన లో భాగంగా మండలంలో పర్యావరణహిత విత్తన గణపతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.గ్రీన్ ఇండియా హరితసేన శంకర్పల్లి మండల ఇంచార్జ్ గొల్ల మల్లేశం ఆధ్వర్యంలో గురువారం స్థానిక నియోజకవర్గ నేతలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా శంకర్పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గడిచేర్ల గోవర్ధన్ రెడ్డి, శంకర్ పల్లి మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బద్దం శశిధర్ రెడ్డి, అలాగే శంకర్పల్లి మండల మాజీ ఎంపిపి ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డిలతో పాటు ఇతర ముఖ్య పార్టీ నాయకులకు విత్తన గణేశుని ప్రతిమలను అందజేశారు.ఈ సందర్భంగా నాయకులకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు ప్రత్యామ్నాయంగా, నిమజ్జనం తర్వాత మొక్కలుగా మొలకెత్తే ఈ విత్తన గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని గొల్ల మల్లేశం కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మట్టి, విత్తన గణపతులనే పూజించాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హరితసేన ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైదరాబాద్ విలీనం సిపిఐ వల్లే :సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 11 (వెలుతురు):**



భారతదేశం అంతట మువ్వన్నెల జండా ఎగురవేసి సంబరాలు చేసుకుంటుంటే నిజం యేలుబడిలోని హైదరాబాద్ సంస్థానం లోని ప్రజలు కట్టు బానిసలుగా ఇబ్బంది పడుతుంటే హైదరాబాద్ సంస్థానం భారతదేశం లో విలీనం చెయ్యాలని కోరుతూ కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి 4500 గ్రామాలను విముక్తి చేసి 10 లక్షల ఎకరాలను పేదలకు పంచి తెలంగాణ ను భారతదేశంలో విలీనం చేయించిన చరిత్ర సిపిఐ కె ఉందని సాయుధ పోరాట చరిత్రను ప్రజలకు తెలియచెయ్యాల్సిన అవసరం కర్తవ్యమ్ సిపిఐ కార్యకర్తలకు ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు.సాయుధ పోరాట పిలుపునిచ్చి నేటికీ సరిగ్గా 80 సంవత్సరాలు కావస్తున్న కారణంగా సాయుధ పోరాట వారోత్సవాలను నేడు ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా నేడు మఖ్దుం నగర్ నాగయ్య విగ్రహం దగ్గర కల అమరవీరుల స్తూపం దగ్గర పూలదండలు వేసి నివాళులు అర్పించారు. సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తూ బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ లు పటేల్ సైన్యం వల్ల వచ్చిందని సాయుధ పోరాటాన్ని అవమానిస్తూ మన చరిత్రను గుజరాతీ వ్యక్తి కి గౌరవం తీసుకురావడం మన పోరాటాన్ని తగ్గిస్తున్నాయని అన్నారు.పటేల్ వచ్చాక నిజాం కాలంలో అరెస్టు అయ్యినవారిని,ఉరి శిక్ష పడ్డ వాళ్ళని విడిచిపెట్ట లేదని చివరికి రాష్ట్రపతి వల్లే బయటకు వచ్చారని అన్నారు.సిపిఐ ఎక్కడ తెలంగాణ ను పరిపాలించి భూములను పంచితే భూస్వాములకు ఇబ్బంది గురయ్యే ప్రమాదం ఉందని గ్రహించే పటేల్ వచ్చారని అన్నారు.కావున తెలంగాణ సాయుధ పోరాటాన్ని స్మరిస్తూ రాబోయే తరాలకు నిజమైన చరిత్ర చెప్పాల్సిన బాధ్యత మన పై ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, మండల కార్యదర్శి స్వామి,సహాయ కార్యదర్శులు హ రినాథ్, రాములు, ప్రజానాట్యమ ండ లి బాబు,సిపిఐ నాయకులు నర్సింహారెడ్డి, సహదేవరెడ్డి,వెంకటాచారి,వెంకటేష్,శ్రీనివాస్ చారీ, శ్రీనివాస్,పెంటన్న,కార్తీక్ యువజన నాయకులు జంబూ, ధర్మేంద్ర, సాహు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ బాధితుడికి ఈహెచ్ఎస్ కింద ఉచిత చికిత్స

- ఆసుపత్రిలో చెల్లించిన ఫీజు రీఫండ్ చేయించిన రంగారెడ్డి జిల్లా DMHO డాక్టర్ స్వర్ణకుమారి

**రంగారెడ్డి వెలుతురు సెప్టెంబర్ 11:**



విద్యుత్ షాక్‌కు గురై ఆసుపత్రిలో చేరిన ఒక ప్రభుత్వ ఉద్యోగి కుమారుడికి ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (EHS) కింద చికిత్స అందించేలా తగిన చర్యలు తీసుకున్నట్లు రంగారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి (DMHO) డాక్టర్ స్వర్ణకుమారి తెలిపారు.సదరు బాధిత కుటుంబం చికిత్స నిమిత్తం ఇప్పటివరకు ఆసుపత్రి యాజమాన్యానికి చెల్లించిన మొత్తాన్ని తిరిగి చెల్లించేలా (రీఫండ్) చర్యలు చేపట్టినట్లు ఆమె వివరించారు. అనంతరం రోగిని నిబంధనల ప్రకారం ఈహెచ్ఎస్ పథకం కింద ఆసుపత్రిలో అడ్మిట్ చేయించి, ఉచితంగా పూర్తిస్థాయి వైద్య సేవలు అందేలా సంబంధిత అధికారులకు, ఆసుపత్రి యాజమాన్యానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు DMHO వెల్లడించారు.

## రాష్ట్ర ప్రభుత్వం గర్భిణుల, చిన్నారుల, విద్యార్థుల

# ఆరోగ్యం పట్ల ప్రత్యేవ శ్రద్ధ వహిస్తూ వారికి పౌష్టికాహారం అందించడం జరుగుతుంది

- ఏలాంటి నిర్లక్ష్యం వహించిన ఉపేక్షించేది లేదు: తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమీషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్

**మేడ్చల్ జిల్లా వెలుతురు సెప్టెంబర్ 11:**





రాష్ట్ర ప్రభుత్వం గర్భిణుల, చిన్నారుల, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేవ శ్రద్ధ వహిస్తూ వారికి పౌష్టికాహారం అందించడం జరుగుతుందని, అందులో ఏలాంటి నిర్లక్ష్యం వహించిన ఉపేక్షించేది లేదని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమీషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమీషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్, సభ్యులు ఆనంద్, జ్యోతి లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో శుక్రవారం పర్యటించారు. మేడ్చల్ తహాసీల్దారు కార్యాలయంలో కీసర ఆర్డిఓ వెంకట్ రెడ్డి ఛైర్మన్ కు, సభ్యులకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముందుగా మేడ్చల్ లోని చౌక ధరల ధుకాణాలను పరిశీలించి డీలర్ తో స్టాక్ వివరాలు,రిజిష్టర్ల నమాదులు పరిశీలించారు. చౌకధరల దుకాణం వద్ద ఫిర్యాదుల బాక్సులు అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా ఫిర్యాదులు ఇచ్చేందుకు గాను జిల్లా సివిల్ సప్లై అధికారి, మండల తహాసీల్దార్ల ఫోన్ నంబర్లు ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రదర్శించాలని ఛైర్మన్ సూచించారు. సన్న బియ్యం అందుతున్నాయా అని, మీకు సౌకర్యవంతంగా డీలర్లు బియ్యం అందిస్తున్నారా అని స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కిష్టాపూర్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ని సందర్శించి డైనింగ్ హాల్, స్టోర్ రూం పరిశీలించి ఎక్స్పైరీ డేట్ చెక్ చేస్తూ సరుకులను వాడాలని, నాణ్యమైన సన్నబియ్యం మాత్రమే వండాలని, బియ్యం నాణ్యత లేకుంటే వెంటనే అధికారులకు తెలియజేసి మార్చుకోవాలని తెలిపారు. స్కూలులో ఉడికించిన గుడ్లను పరిశీలించి వాటి రంగు మారిందని, తెల్లగా ఉండాల్సిన గుడ్లరంగు మారడానికి కారణాలు ఎమిటని అడిగారు. గుండ్లను సేకరించి ఎందుకురంగు మారాయని ఫుడ్ స్టేఫ్టీ అధికారి టెస్ట్ చేయించి నివేదిక అందించాలని ఆదేశించారు. విద్యార్థుల హెల్త్ చెకప్ రిజిష్టర్లను పరిశీలించి రక్తహీనత ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన పౌష్టికాహారాన్ని అందించాలని ప్రిన్సిపల్ కు సూచించారు. పేరెంట్స్ కమిటీ మీటింగులు నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకొని సంబంధిత రిజిష్టర్లను పరిశీలించారు. పదవ తరగతి విద్యారుల తో ముచ్చటిస్తూ స్కూల్ లో ఏమైనా సమస్యలున్నాయా అని, మెను ప్రకారం అల్పాహారం, భోజనం, స్నాక్స్ అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మంచినీరు టాయిలెట్లు మౌళిక వసతులు సరిగా ఉన్నాయా అని అడిగి, ఏవైనా సమస్యలుంటే ధైర్యంగా తమ దృష్టికి తీసుకురావాలని ఛైర్మన్ విద్యార్థులకు సూచించారు. నిర్భయంగా నిజాన్ని చెప్పే ధైర్యం ఉండాలని, అప్పుడే సమస్యలను ధైర్యంగా ఎదురుకుంటారని, తద్వారా భవిష్యత్తులో సమాజం పట్ల బాధ్యతగా ఉండగలరని విద్యార్థులకు భోధించారు.దమ్మాయిగూడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులు అధిక సంఖ్యలో లంచ్ బాక్సులు తెచ్చుకోవడం గమనించిన కమీషన్ సభ్యులు, ఎందుకు ఇంటి నుండి బాక్స్ తెచ్చుకుంటున్నారని అడుగగా, విద్యార్థులు భోజనం సరిగా ఉండడం లేదని కమీషన్ దృష్టికి తీసుకువచ్చారు. ఇలాంటి లోపాలను ఉపేక్షించబోమని విచారించి సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని, తాము మళ్లీ వచ్చి పరిశీలస్తామని అధికారులను హెచ్చరించారు. అనంతరం దమ్మాయిగూడలోని అంబేద్కర్ నగర్ లోని, జవహార్ నగర్ మల్కాపురంలోని అంగన్ వాడీ కేంద్రాలను ఛైర్మన్ సభ్యులు సందర్శించారు. కేంద్రాలలో ఎంత మంది చిన్నారులున్నారని, ఎంతమంది గర్భిణులు వస్తారని, వారికి సరిపడా పౌష్టికాహారం, గుడ్డు, పాలు అందించడం జరుగుతుందా అని పరిశీలించారు. అంగన్ వాడీ సెంటర్లలో భోజనం మెను ప్రదర్శించాలని అదేశించారు. గర్భిణులు, 14 సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారం తీసుకోవడం వారి హక్కు అని, చట్టబద్ధమైన ఈ హక్కును కచ్చితంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత కమీషన్ పైన ఉందన్నారు. ఈ హక్కు దారులకు నష్టం జరుగకుండా వారి హక్కులకు భంగం కలుగకుండా చూడడానికి కమీషన్ ఎప్పుడు సిద్దంగా ఉంటుందన్నారు. ఏక్కడైన సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని సభ్యులు తమ ఫోన్ నంబర్లను గర్భిణి స్త్రీలకు అందజేసారు. ఈ పర్యటనలో నోడల్ అధికారి సాంబశివరావు, జిల్లా బిసి, ఎస్సీ, ఎస్టి, మైనారిటి సంక్షేమ అధికారులు ఝూన్సీరాణి, వినోద్ కుమార్, పద్మజా, కాంతమ్మ, డిఎం అండ్ హెచ్ఓ అనంద్, సివిల్ సప్లై అధికారులు సుగుణబాయి, శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి శారద, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సోమనాథ క్షేత్రంలో శాంతి సమత్వ దినోత్సవం





**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 11:**

శ్రీ సోమనాథ క్షేత్రంలో శాంతి సమత్వ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శాంతి యుగస్థాపకులు శ్రీ సోమనాథ మహర్షి ఆదేశానుసారం ఈ ఉత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చౌటుప్పల్ పురపాలిక చైర్ పర్సన్ ముగుదాల పావని రమేష్ గౌడ్ చేతుల మీదుగా శివలింగానికి క్షీరాభిషేకం, జలాభిషేకం, పుష్పాభిషేకం నిర్వహించారు. మహర్షి చిత్రపటంతో ఆయన భక్తులు నిర్వహించిన నగర సంకీర్తనలు పురపాలక చైర్పర్సన్ మోగదాల పావని, రమేష్ గౌడ్లు పాల్గొన్నారు. మహర్షులవారికి అఖండ దీపారాధన చేశారు. క్షేత్ర కమిటీ అధ్యక్షుడు బడుగు నరసింహ చేతుల మీదుగా ప్రణవ, శాంతి పతాకాలను ఆవిష్కరించారు. సామూహిక ధ్యానం చేశారు. వేదమూర్తులచే మృత్యుంజయ యాగం, అక్షర లక్ష్య యాగం శాస్త్రవేత్తంగా జరిపారు. శ్రీ సోమనాథ మహర్షి భక్తులు శిష్యులు సామూహికంగా శతక పారాయణం చేశారు. ఈ ఉత్సవాల్లో శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు బడుగు జయప్రకాష్, క్షేత్ర కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అప్పిడి రాంరెడ్డి, ఉపాధ్యక్షుడు మండలోజు సుభాష్ చారి, కార్యదర్శి గట్టు ప్రభాకర్, ఉప కార్యదర్శి చిరువెల్ల రవీందర్, కోశాధికారి ఊరా కృష్ణమూర్తి, మహర్షి శిష్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఫిన్లాండ్ విద్యా క్షేత్ర పర్యటనకు

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు ఎంపిక

**గుండాల, సెప్టెంబర్ 11 (వెలుతురు ):**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎడ్యుకేషనల్ ఎక్స్పోజర్ విజిట్లో భాగంగా ఫిన్లాండ్లో జరగనున్న విద్యా క్షేత్ర పర్యటనకు యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని ఆదర్శ (మోడల్) పాఠశాలకు చెందిన టీజీటీ ఫిజిక్స్ ఉపాధ్యాయుడు వరకాల మధుసూదన్ రావు ఎంపికయ్యారు.ఈ నెల 26వ తేదీ నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకు ఫిన్లాండ్లో నిర్వహించనున్న ఈ విద్యా క్షేత్ర పర్యటనలో ఆయన పాల్గొననున్నారు. ఫిన్లాండ్లోని విద్యా విధానాలు, బోధనా పద్ధతులు, ఆధునిక విద్యా విధానాలు, విద్యార్థుల అభ్యసన ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించే అవకాశం ఈ పర్యటన ద్వారా లభించనుంది.మధుసూదన్ రావు ఎంపిక కావడం పట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి. రామ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది గుండాల మండలానికి, మోడల్ స్కూల్కు గర్వకారణమని పేర్కొన్నారు. ఉపాధ్యాయుడిగా ఆయన చేస్తున్న సేవలకు ఈ ఎంపిక గుర్తింపుగా నిలుస్తుందని అభినందించారు.ఈ సందర్భంగా గుండాల సర్పంచ్ దేవరబోయిన ఐలయ్య, పాచిల్ల సర్పంచ్ మహేష్, గుండాల ఎంఈఓ అగ్గి రాము లు, గుండాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఫిజిక్స్ ఉపాధ్యాయుడు బాలరాజు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు మధుసూదన్ రావును ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఫిన్లాండ్ పర్యటన ద్వారా అక్కడి ఉత్తమ విద్యా తెలుసుకుని, వాటిని మన విద్యార్థుల బోధనలో ఉపయోగించేందుకు కృషి చేయాలని వారు ఆకాంక్షించా రు. ఈ ఎంపిక పట్ల మోడల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలిగా కొండ్ర సైదమ్మ



**మునుగోడు,సెప్టెంబర్ 11 (వెలుతురు):**

చందుపట్ల ఎంజేపీ బాలికల పాఠశాలలో టీజీటీ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన కొండ్ర సైదమ్మ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్నారు. శుక్రవారం కట్టంగూర్లోని జెడ్పీహెచ్ఎస్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ అంబటి అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుత్తా మంజుల చేతుల మీదుగా ఆమెకు అవార్డును అందజేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు ఫిజిక్స్, సైన్స్పై ఆసక్తి పెంచేందుకు సైదమ్మ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా అభినందించారు. ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తూనే డిప్యూటీ వార్డెన్గా విద్యార్థుల సంక్షేమానికి సేవలందిస్తున్నారని కొనియాడారు. ప్రిన్సిపాల్ పనసం మాధవి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఆమెను అభినందించారు. సైదమ్మ భర్త కిషోర్,కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్సాహంగా పాఠశాలల క్రీడా పోటీలు



**మునుగోడు,సెప్టెంబర్ 11 (వెలుతురు ):**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు శుక్రవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఎంపీడీవో పరుపాటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహగౌడ్, ఎంఈఓ తలమల్ల మల్లేశం పోటీలను ప్రారంభించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పలు క్రీడాంశాల్లో పాల్గొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహగౌడ్ సహకారంతో బహుమతులు అందజేశారు. అదేవిధంగా క్రీడ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయులకు ముచ్చపోతుల మారయ్య–రాములమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ముచ్చపోతుల శ్రీనివాస్ భోజన వసతి కల్పించారు. క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సర్పంచ్ రమాదేవి నరసింహ గౌడ్,ముచ్చపోతుల శ్రీనివాస్ను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.



**మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 11:**

**ఇప్పర్తి గ్రామానికి చెందిన దోటి వందన జడ్పీహెచ్ఎస్ పలివెల గ్రామానికి చెందిన హైస్కూల్ పిల్లలు టెన్త్ క్లాస్ నైన్త్ క్లాస్ మరియు ఎయిత్ క్లాస్ వాలీబాల్ దోటీ వందన కబడ్డీ విశ్వనాథుల అఖిల కోకో బత్తుల గాయత్రి మరియు ఉమెన్స్ కబడ్డీ కొక్కో వాలీబాల్ జిల్లా పోటీ సెలక్షన్ కు అర్హులయినందుకు పలువల జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నాంవందన**

## చెరువు మోటార్లకు కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

**మునుగోడు, సెప్టెంబర్ 11(వెలుతురు ):**



మండల పరిధిలోని పులి పల్పుల గ్రామ పంచాయతీ చెరువు మోటార్లకు విద్యుత్ సరఫరా అందించే ట్రాన్స్ఫార్మర్ పూర్తిగా దెబ్బతినడంతో గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ కంభంపాటి జ్యోతి వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఏఈ, గ్రామ లైన్మెన్ చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించారు.చెరువు మోటార్లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా 25 కేవీ సామర్థ్యం గల నూతన ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసి ఫిట్టింగ్ చేశారు. దీంతో మోటార్లకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించడంతో గ్రామస్థులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యేకు,విద్యుత్ శాఖ అధికారులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## కుట్టు శిక్షణతో స్వయం ఉపాధి

**గుండాల, సెప్టెంబరు 11 (వెలుతురు):**




మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో మరిపడిగ గ్రామంలో అలీప్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ముగిశాయి. శిక్షణ పూర్తి చేసిన మహిళలకు గురువారం ధ్రువపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎంఎస్ఎంఈ సలహాదారు పానుగంటి రేఖ మాట్లాడుతూ కుట్టు నైపుణ్యాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు ఇంటి వద్దే ఉపాధి పొందాలని సూచించారు. సర్పంచ్ గూడెపు కుమార్ మాట్లాడుతూ గ్రామీణ మహి ళలకు అలీప్ సంస్థ అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు.కార్యక్రమంలో కార్యదర్శి బి మధు, , శిక్షణ పొందిన మహి ళలు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 11:**



**భారత్ సేవా సహకార ఫోరం ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ తెలంగాణ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ గారి సౌజన్యంతో చౌటుప్పల పురపాలక కేంద్రంలో ట్రస్ట్ సభ్యులు మురళి గారు ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రజలకు విగ్రహాలు పంపిణీ చేయడం జరిగినది. పర్యావరణ పరిరక్షించడం ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అని మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే లక్ష్యంతో భారత సేవా సహకార ఫోరం ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు ఈ కార్యక్రమం లో ట్రినిటీ విద్యాలయ డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్ ఉజ్జిని మంజుల గారు మున్సిపల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ నరసింహ గౌడ్ శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయ కమిటీ ధర్మకర్తలు ఆవుల యేసు యాదవ్ వరకాల రవి గౌడ్ బొబ్బిళ్ళ సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.**

## సహస్ర లింగార్చన, రుద్రాభిషేకం

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 11:**



**చౌటుప్పల్ లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రావణ మాసం అమావాస్య సందర్భంగా సహస్ర లింగార్చన రుద్రాభిషేకం వేద పండితులు శ్రీ పెద్ది సుధాకర్ శర్మ మరియు శ్రీ పెద్ది సుధాకర్ శర్మ శ్రీ సతీష్ శర్మ గార్లచే సహస్ర లింగార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలు వర్కాల రవి గౌడ్, ఆవుల యేసు యాదవ్, గగులోతు అరుణ నాయక్, దేవాలయ మాజీ ధర్మకర్త ఉప్పల కృష్ణ గుప్తా కుసుమ దంపతులు, కొసనం రాంరెడ్డి అనురాధ దంపతులు, చింతల తిరుమలరెడ్డి, ఉప్పల కేదారినాథ్ దీపికా దంపతులు, పెద్ది స్వాతి కిషోర్ శర్మ గారు, బొబ్బిళ్ళ సామ్రాట్ బొబ్బి, బొడ్డు రాజేందర్ రెడ్డి, మామిడి వెంకటమ్మ, దేవాలయ అర్చకులు రోహిత్ మిశ్రా తదితర భక్తులు పాల్గొన్నారు.**

# గణేష్ నిమజ్జనానికి ఎస్సారెస్పీ కాలువల్లో నీటిని విడుదల చేయాలి

- **కలెక్టర్, పోలీస్ కమిషనర్, ఇరిగేషన్ ఎస్ఈలను వ్యక్తిగతంగా కలిసి వినతి పత్రాలు అందజేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్**

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 11:**
గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జన కార్యక్రమాలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ కోరారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, నీటిపారుదల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ)లను మేయర్ వ్యక్తిగతంగా కలిసి నిమజ్జన ఏర్పాట్లపై ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం ఆయా అధికారులకు వినతిపత్రాలను అందజేశారు.అలాగే జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు లేఖలు రాసి, గణేష్ నిమజ్జనానికి అనుకూలంగా ఎస్సారెస్పీ కాలువల్లో ముందస్తుగా నీటిని విడుదల చేయాలని మేయర్ విజ్ఞప్తి చేశారు.

**చింతకుంట, కొత్తపల్లి నిమజ్జన కేంద్రాలకు ముందస్తుగా నీటి విడుదల చేయాలి**

కరీంనగర్ నగరంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన గణేష్ విగ్రహాలను ప్రతి సంవత్సరం చింతకుంట, కొత్తపల్లి ప్రాంతాల్లోని ఎస్సారెస్పీ కాలువల్లో నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తోందని మేయర్ తెలిపారు.ఈ ఏడాది కూడా వేలాది మంది భక్తులు నిమజ్జన కార్యక్రమానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున, నిమజ్జన తేదీలను దృష్టిలో ఉంచుకొని కాలువల్లో ముందుగానే సరిపడా నీటిని విడుదల చేసి, అవసరమైన నీటిమట్టాన్ని నిరంతరం కొనసాగించాలని ఇరిగేషన్ ఎస్ఈని కోరారు.కాలువల్లో నీరు లేకపోవడం లేదా నీటిమట్టం తక్కువగా ఉండటం వల్ల నిమజ్జనానికి ఆటంకం కలగడంతో పాటు భక్తులకు ఇబ్బందులు, ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ముందస్తు కార్యాచరణ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.

**అన్ని శాఖల సమన్వయానికి కలెక్టర్ ప్రత్యేక ఆదేశాలు ఇవ్వాలి**

నిమజ్జన ఏర్పాట్లలో ఇరిగేషన్, పోలీస్, నగరపాలక సంస్థ, విద్యుత్, వైద్య–ఆరోగ్య, అగ్నిమాపక శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని మేయర్ పేర్కొన్నారు.సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి, చింతకుంట, కొత్తపల్లి నిమజ్జన కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తయ్యేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.నిమజ్జన ప్రాంతాల్లో ప్రధాన రహదారుల మరమ్మతులు, గుంతల పూడ్చివేత, గ్రావెల్ ఏర్పాటు, నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్లడ్‌లైట్లు, తాగునీటి సౌకర్యం, పారిశుధ్య నిర్వహణ, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, క్రేన్లు, బారికేడింగ్, గజ ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు, సమాచార బోర్డులు తదితర సౌకర్యాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని కోరారు.

**పటిష్ఠ పోలీస్ బందోబస్తు.. ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళిక**

గణేష్ విగ్రహాల ఊరేగింపు మార్గాలు, ప్రధాన కూడళ్లు, నిమజ్జన కేంద్రాల వద్ద పటిష్ఠమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్‌ను మేయర్ కోరారు.భక్తుల రద్దీ కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందుగానే ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళిక రూపొందించి, అవసరమైన ప్రాంతాల్లో వాహనాల దారి మళ్లింపు చర్యలు చేపట్టాలని సూచించారు.మహిళలు, చిన్నారుల భద్రతతో పాటు భక్తుల రద్దీ, వాహనాల క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. నిమజ్జన కేంద్రాల్లో సీసీ కెమెరాలు, పోలీస్ కంట్రోల్ పాయింట్లు, మహిళా పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ వాలంటీర్లు, అత్యవసర సహాయక బృందాలను అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

**భక్తుల భద్రతే ప్రథమ ప్రాధాన్యత**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు కరీంనగర్ నగర ప్రజల భక్తి, సంస్కృతి, సామూహిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి



అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీస్ సిబ్బంది పరస్పరం సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేయర్ విజ్ఞప్తి చేశారు.

## బలమే జీవనము..
# బలహీనతే మరణం: మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 11:**
యువతలో మానవతా విలువలు, క్రమశిక్షణ, సేవా భావం పెంపొందాలని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద 133వ చికాగో ఉపన్యాస వార్షికోత్సవం సందర్భంగా నేషనల్ యూత్ ప్రాజెక్ట్ (NYP), నీఫా, తెలంగాణ గాంధీ స్మారక నిధి ఆధ్వర్యంలో రూపొందించిన బ్రోచర్‌ను శుక్రవారం మేయర్ కార్యాలయంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. "బలమే జీవనము.. బలహీనతే మరణం" అనే స్వామి వివేకానంద సందేశం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. యువతలో సన్నగిల్లుతున్న మానవతా విలువలు, గౌరవ మర్యాదలు, క్రమశిక్షణ, సేవా భావాన్ని తిరిగి పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. యువత చెడు మార్గాలకు దూరం గా ఉంటూ సానుకూల ఆలోచనలతో ముందు కు సాగాలని సూచించారు. ఎప్పుడైతే చెడు మార్గాలను అవ



లంబిస్తామో, అప్పుడే మన భవిష్యత్తు నాశనం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి యువకుడు మంచి వ్యక్తిత్వాన్ని, ఉన్నత మైన క్యారెక్టర్‌ను నిర్మించుకొని, సమాజంలో విలువలతో కూడిన ఉన్నత జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద మార్గంలో యువత నడుస్తూ భాగస్వా ములు కావాలని మేయర్ ఆకాంక్షించారు. యువతలో దేశభక్తి, సేవా దృక్పథం, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ యూత్ ప్రాజెక్ట్ రాష్ట్ర అధ్యక్షులు యాదవరాజు, 3వ డివిజన్ కార్పొరేటర్ సాధినేని లావణ్య మునీం దర్, యువ నాయకులుగ గాండ్ల. నరేష్, వద్దేప ల్లి రాజు, కొలగాని అభినయ్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## పట్టుదల.. అంకితభావం..
# కఠోర శ్రమే విజయానికి సోపానాలు



- **నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**



**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 11:**
పట్టుదల, అంకితభావం, కఠోర శ్రమతో నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాలలో "నా దేశం – నా జాతి – నా బాధ్యత" అనే అంశంపై వ్యక్తిత్వ నిర్మాణ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. నేషనల్ యూత్ ప్రాజెక్ట్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, 1893 సెప్టెంబర్ 11న అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన సర్వమత సమ్మేళనంలో స్వామి వివేకానంద చేసిన చారిత్రాత్మక ప్రసంగం ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ఔన్నత్యాన్ని చాటిందన్నారు. స్వామి వివేకానంద చూపిన మార్గం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.విద్యార్థులు స్వామి వివేకానంద బోధనలు, ఆధ్యాత్మిక సందేశాలను ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం, కఠోర శ్రమతో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నతమైన విలువలు, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి వివిధ నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు సమాజం, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మేయర్ ఆకాంక్షించారు.జిల్లా యువజన అధికారి జి. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యతో పాటు వివిధ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, సన్మార్గంలో నడుస్తూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం, దేశభక్తి, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీఓ బి. సంపత్ కుమార్, ఏవో బి. శ్రావణ్ కుమార్, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ ఆర్. గోపికృష్ణ, నేషనల్ యూత్ ప్రాజెక్ట్ బాధ్యులు కె. యాదవరాజు, ఎం.డి. తాహర్ పాషా, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కరెంటు కోతలు - రైతుల వెతలు





- **విద్యుత్ కోతలకు నిరసనగా రైతుల ఆందోళన**
- **రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకుల ధర్నా, రాస్తారోకో**

**కౌడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 11:**

కౌడిపల్లి మండలంలోని వెంకట్రావుపేట్ చౌరస్తా వద్ద జాతీయ రహదారి 765 D పైన కరెంటు కోతలకు నిరసనగా రైతులు మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భారీ ధర్నా, రాస్తారోకో చేపట్టారు. రైతులు మాట్లాడుతూ ఇప్పటికే వర్షాలు లేక వేసిన పంటను పండించడానికి బోర్లు, వ్యవసాయ మోటార్లపై ఆధారపడుతున్న మాకు నిరంతర విద్యుత్ సరఫరా కీలకంగా మారింది అయితే విద్యుత్ కోతల కారణంగా మోటార్లు పనిచేయక పంటలకు సకాలంలో నీరు అందడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రైతు బతికితేనే రాష్ట్రం బతుకుతుంది, రైతు పొలంలో పంట పండాలి అంటే నిరంతర విద్యుత్ ఎంతో అవసరం. రైతులకు 24 గంటల నాణ్యమైన కరెంటు అందించాలని డిమాండ్ చేశారు. ఇది రాజకీయ పోరాటం కాదు –అన్నదాత హక్కుల కోసం చేస్తున్న పోరాటం అని రైతుల పక్షాన రైతుల గొంతుక గా మా పోరాటం కొనసాగుతూ ఉంటదని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకో విషయం తెలుసుకున్న నర్సాపూర్ సిఐ రంగా కృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో, బిఆర్ఎస్ నేతలతో మా ట్లాడుతూ ఆందోళన విరమించాలని ప్రయాణికులకు ఇబ్బంది కలుగు తుందని నిరసనను విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు సారా రామా గౌడ్, మండల యూత్ అధ్యక్షులు సందీప్ కుమార్ తో పాటు వివిధ గ్రామాల బిఆర్ఎస్ సర్పంచులు, ఉప సర్పం చులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా హయత్ నగర్ నారాయణ స్కూల్ లో గ్రాండ్ పేరెంట్స్ డే సెలబ్రేషన్స్

**హయత్ నగర్ వెలుతురు సెప్టెంబర్ 11:**

శుక్రవారం రోజున నారాయణ స్కూల్ హయత్నగర్ బ్రాంచ్ లో గ్రాండ్ పేరెంట్స్ డే సందర్భంగా తెలుగు సందేశం అమ్మానాన్నల ప్రేమకు మూలం, కుటుంబానికి వెన్నెముక తాతయ్య–అమ్మమ్మలు, నాన్నమ్మ–తాతయ్యలు. వారి ఆశీర్వాదం మన జీవితానికి అమూల్యమైన వరం, వారి అనుభవం మనకు మార్గదర్శకం.వారి ప్రేమ, ఆప్యాయత, విలువలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి.ప్రపంచ గ్రాండ్ పేరెంట్స్ డే సందర్భంగా అందరి తాతయ్యలు, అమ్మమ్మలు, నాన్నమ్మలు, తాతయ్యలకు హృదయపూర్వక శుభాకాంక్షలు.



తెలియజేస్తూ వారు ఎంతో ఉత్సాహంగా వివిధ కార్యక్రమాలు పాల్గొంటూ గణపతి నవరాత్రుల సందర్భంగా మట్టితో మట్టి గణపతిని చేసి వారి ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని కనపర్చి వారి విద్యార్థి విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచారు, ఈ కార్యక్రమంలో ఏజిఎం రవీంద్రబాబు, ప్రిన్సిపల్ మానస, కోఆర్డినేటర్ ప్రియాంక, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపల్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యత ఇవ్వాలి: మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 11:**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి, తమ ప్రతిభను రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చాటుకోవాలని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (SGF) కరీంనగర్ అర్బన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఫిట్ ఇండియా', 'ఖేలో ఇండియా' కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారికి మెరుగైన అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని మేయర్ పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. క్రీడలు కేవలం శారీరక వ్యాయామానికే పరిమితం కావని, వాటి ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, పట్టుదల, జట్టుగా పనిచేసే మనస్తత్వం పెంపొందుతాయని అన్నారు. గెలుపోటములు ఆటలో సహజమని, అయితే ఓటమిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతూ లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. "చదువుకు ఎంత ప్రాధాన్యత ఇస్తామో, క్రీడలకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి. చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవచ్చు" అని మేయర్ అన్నారు.వి



ద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారు తమ లక్ష్యాలను సాధిం చేలా పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, పీ ఈటీలు ప్రోత్సహించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రతిభావంతులైన క్రీడాకారులకు సరైన వేదికలు కల్పిస్తే వారు ఉన్నత స్థాయిలో రాణించగలరని తెలిపారు.వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌కు ఆతిథ్యం అందిస్తున్న కోటా గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ అంజిరెడ్డి కి మేయర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏ కార్యక్రమమైనా విజయవంతం కావాలంటే అందరి సహకారం అవసరమని, విద్యా సంస్థలు క్రీడలను ప్రోత్సహించడంలో ముం దుండాలని అన్నారు. "ఈనాటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్. మీలోని ప్రతిభను గుర్తించి, కష్టపడి సాధన చేస్తే మీరు అనుకున్న లక్ష్యాలను తప్పకుండా సాధించగలరు" అని విద్యార్థులకు మేయర్ ప్రోత్సాహం అందించారు.ఈ కార్యక్ర మంలో డీఈవో చైతన్య జైని ,కోటా గ్రూప్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ అంజిరెడ్డి,కార్పొరేటర్ గాజా శివరాం ,జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి బన్సీలాల్, అర్బన్ సెక్రటరీ శంకరయ్య, నేషనల్ వాలీబాల్ ప్లేయర్ శ్రీనివాస్ , ఉపాధ్యాయులు, పీఈటీలు, క్రీడాకారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# కుల ఆధారిత దూషణలు, మహిళా పోలీసు సిబ్బంది పట్ల అనుచిత ప్రవర్తనపై తెలంగాణ డీజీపీకి సమగ్ర నివేదికలు సమర్పించాలని TGHRC ఆదేశం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 11:** తెలంగాణ మానవ హక్కుల కమిషన్ (TGHRC) గౌరవ చైర్‌పర్సన్ డా. జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో, 07.09.2026న జరిగినట్లు ఆరోపించబడిన రెండు సంఘటనలకు సంబంధించి దాఖలైన ఫిర్యాదులపై ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రెండు ఫిర్యాదులపై తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్ నివేదికలు సమర్పించాలని ఆదేశించింది.S.R. No.3678 of 2026లో జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పిల్లి సుధాకర్ మరియు ఇతరులు చేసిన ఫిర్యాదులో, BRS MLC శ్రీ తాటా మధుసూదన్, దళిత సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ను మీడియా సమక్షంలో అసభ్య పదజాలంతో దూషించినట్లు ఆరోపించారు. అలాగే, దళితులు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావుకు చెందిన ఎర్రవెల్లి, సిద్ధిపేట జిల్లా ఫామ్‌హౌస్ ఎదుట నిరసన నిర్వహించిన సమయంలో, BRS నాయకురాలిగా పేర్కొన్న శ్రీమతి పావని గౌడ్ మరియు ఇతరులు పసుపు నీరు, పాలు చల్లి ప్రాంతాన్ని "శుద్ధి" చేసినట్లు, దళిత నిరసనకారులను అవమానకర పదజాలంతో దూషించినట్లు ఆరోపించారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు కోరారు.S.R. No.3680 of 2026లో శ్రీమతి ఇందిరా శోభన్ చేసిన ఫిర్యాదులో, తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో జరిగిన నిరసన కార్యక్రమంలో కొంతమంది BRS ఎమ్మెల్యేలు నల్ల టీ-షర్టులు తొలగించి, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధుల్లో ఉన్న మహిళా పోలీసు సిబ్బంది సమక్షంలో అర్ధనగ్నంగా నిలబడినట్లు ఆరోపించారు. ఈ ప్రవర్తన మహిళా పోలీసు సిబ్బందికి ఇబ్బంది, మానసిక వేదన, అవమానాన్ని కలిగించడంతో పాటు వారి గౌరవం, భద్రతపై ప్రభావం చూపిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంఘటనపై విచారణ జరిపి, CCTV మరియు ఇతర వీడియో




దృశ్యాలను పరిశీలించి, బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు కోరారు.రికార్డులో ఉన్న అంశాలను పరిశీలించిన అనంతరం, రెండు కేసుల్లోనూ తెలంగాణ రాష్ట్ర డీజీపీ, హైదరాబాద్ నుంచి నివేదికలు కోరుతూ గౌరవనీయ చైర్‌పర్సన్ ఆదేశాలు జారీ చేశారు. తదుపరి నివేదిక కోసం రెండు కేసులను 09.10.2026కు వాయిదా వేశారు.

# భూలోక్ రెడ్డి, భూక్య సతీష్ కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమ్మిగౌడ్..

- **బాధిత కుటుంబాలకు అండగా ఉంటా: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమ్మిగౌడ్**

**కేసముద్రం వెలుతురు సెప్టెంబర్ 11:** ఇటీవల అకాల మరణం చెందిన పలువురి కుటుంబ సభ్యులను కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరు సమ్మిగౌడ్ స్థానిక సర్పంచ్ యాసాడి బాలాజీ రెడ్డి మరియు మాజీ సర్పంచులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పలు భాదిత కటుంబాలను పరామర్శించి తమ సంతాపాన్ని తెలియజేశారు.. కోరుకొండపల్లి గ్రామ పరిధిలోని మెగ్యా తండాలో ఇటీవల మృతి చెందిన యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భూక్య సతీష్ తండ్రి భూక్యా రామ్ కోటి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. రామ్ కోటి కుమారులు భూక్య లక్ష్మణ్, భూక్య సతీష్, భూక్య విజేందర్లతో మాట్లాడి ఓదార్చారు. కుటుంబానికి ఎల్లప్పుడూ



అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా కోరుకొండపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వేం నరేందర్ రెడ్డి అనుచరులు మూల భూలోక్ రెడ్డి తమ్ముడు మూల ఆనంద్ రెడ్డి మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఆనంద్ రెడ్డి కుమారుడు మూల రాజ వర్ధన్ రెడ్డి, సోదరుడు మూల భూలోక రెడ్డిలను పరామర్శించి,ఆనంద్ మరణం వారి కుటుంబానికి తీరని లోటని,వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని, తమ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సట్ల శ్రీనివాస్,బీరం గోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ నాగేల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మేడి ఉపేందర్ గౌడ్, శ్రీనివాస్ నాయక్,వార్డు సభ్యులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఏఐపై వర్క్‌షాప్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 11:** ఈ వర్క్ షాప్ ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంట వరకు నాంపల్లి, ఛాపెల్ రోడ్డులోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో జరుగుతుంది. మూడు గంటలపాటు జరిగే ఈ వర్క్ షాప్ లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రవేశిక, వినియోగించే టూల్స్, పద్ధతులు, దీని ద్వారా రూపొందించే అంశాలలో బాధ్యతాయుత, నైతిక ప్రమాణాల లాంటి అంశాలు ఇందులో ఉంటాయి. వర్క్ షాప్ లో పాల్గొనేందుకు ఆసక్తి గల జర్నలిస్టులు వారి పేరు, పని చేస్తున్న మీడియా సంస్థ, ప్రదేశం, మొబైల్ నెంబర్ వివరాలు తెలుపుతూ అకాడమి వాట్సప్ నెంబర్ 7093600977 కు తమ పేర్లను




2025, సెప్టెంబర్-15వ తేదీలోగా నమోదు చేసుకోవాలి. ముందుగా నమోదు చేసుకున్న అర్హత గల 50 మంది వర్కింగ్ జర్నలిస్టులకు ఈ వర్క్ షాప్ లో పాల్గొనే అవకాశం ఉంటుంది.

# శ్రీశైలమల్లన్నను దర్శించుకున్న ఆరుట్ల శ్రీమహాలక్ష్మి సిండికేట్ గ్రూప్ సభ్యులు

- **వర్షాలు బాగా కురవాలని శ్రీశైలం మల్లికార్జున స్వామిని మొక్కుకున్న శ్రీ మహాలక్ష్మి సిండికేట్ గ్రూప్ అధ్యక్షుడు అంతటి రాజుగౌడ్ వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్**

**మంచాల వెలుతురు సెప్టెంబర్ 11:** మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన శ్రీ మహాలక్ష్మి సిండికేట్ గ్రూప్ అధ్యక్షుడు అంత టి రాజుగౌడ్ ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మి సిండికేట్ గ్రూప్ సభ్యులు శ్రీ శైలం యాత్రకు బ యలుదే రి వెళ్లారు శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకున్నారు సందర్భంగా శ్రీ మహాలక్ష్మి సిండికేట్



గ్రూప్ అధ్యక్షుడు అంతటి రాజుగౌడ్ వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ మాట్లాడుతూ వర్షా లు సరైన సమయానికి కురవక రైతులు నాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని వర్షాలు బా గా రైతుల పంటలు బాగా పండి అందరూ సుఖ సంతోషాలతో జీవించేలాచూడాలని ఆ శ్రీ శైల మల్లికా ర్జున స్వామిని మొక్కుకుంటూ పూజలు చేశామన్నారు కార్యక్ర మంలోశ్రీ మ హాలక్ష్మి సిండికేట్ గ్రూప్ సభ్యులు నూ తన గం టి కృష్ణ మడపాకుల యాదగిరి పల్లె శ్రీనివాస్ గౌ డ్ యాట జలంధర్ ముదిరాజ్ ఎన్నుదుల మహేష్ అంతటి కృష్ణగౌడ్ ఆమంచ సంతోష్ నూత నగంటి చిన్నకృష్ణ పాల్గొన్నారు.

# చట్ట సవరణతో పల్లెల బలోపేతం

- **మహిళా సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు గుంటిపల్లి రేణుక**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 11:** పంచాయతీరాజ్ బిల్లు చట్ట సవరణతో పల్లెలు అభివృద్ధికి మరింత దారి సుగమం అయినట్టు మహిళా సర్పంచ్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు గుంటుపల్లి రేణుక చెప్పారు.గ్రామ పంచాయతీలకు, సర్పంచులకు పూర్తి అధికారాలు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పంచాయతీరాజ్ చట్ట సవరణను మహిళా సర్పంచుల ఫోరం స్వాగతించింది. ఈ మేరకు శుక్రవారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి రేణుక హర్ష వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నిర్ణయం గ్రామస్వరాజ్య స్ఫూర్తికి నిజమైన అర్థం చేకూరుస్తుందని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీలకు పూర్తి అధికారాలు దక్కడం వల్ల స్థానిక సమస్యల పరిష్కారంలో సర్పంచులు మరింత సమర్థవంతంగా వ్యవహరించగలరని, గ్రామాభివృద్ధి కార్యక్రమాలను ఆలస్యం లేకుండా అమలు చేయగలమని రేణుక అన్నారు. ముఖ్యంగా మహిళా సర్పంచులకు ఇది మరింత ఊతమిస్తుందని, స్థానిక పాలనలో వారి పాత్రను బలోపేతం చేస్తుందని తెలిపారు.ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు



మహిళా సర్పంచుల ఫోరం తరపున రేణుక కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచుల డిమాండ్లను పరిగణనలోకి తీసుకుని, వారి గళానికి ప్రాధాన్యత ఇచ్చినందుకు మంత్రి సీతక్కను ఆమె అభినందించారు.గ్రామ పంచాయతీలకు అధికారాల వికేంద్రీకరణ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రాబోయే రోజుల్లో నిధుల కేటాయింపులోనూ, పరిపాలనా వ్యవహారాల్లోనూ సర్పంచులకు మరింత స్వేచ్ఛ కల్పించాలని రేణుక కోరారు.

# ఆరుట్ల గ్రామంలో బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు కండ్ల అద్దాలు పంపిణీ చేసిన బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు

- **పేద ప్రజలకు వైద్యం అందించడం సేవ చేయడమే బిఅర్ఎస్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి లక్ష్యం ఫౌండేషన్ సభ్యుడు పున్నం రాము**

**మంచాల వెలుతురు సెప్టెంబర్ 11:** మంచాల మండలం ఆరుట్ల గ్రా మంలో గత కొన్ని రోజులా క్రి తం బిఅర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూ డిద మ గారి ప్రోత్సాహం సాయి కీర్తన్ రెడ్డి లెగసీ ట్రస్ట్ ఆధ్వర్యంలో సాదురాం కంటి ఆసు పత్రి వైద్యుల చేత ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగాకంటి పరీక్ష చేసుకు న్న బాధితులకు ఆపరేషన్ అవస



రమైన బాధితులకు ఉచిత ఆపరేషన్ మరియు మందగించిన చూపుకు అనుగుణంగా కళ్ళ అద్దాల పంపిణీ చేశారుఈకార్యక్రమంలోపున్నంరాము మాట్లాడు తూ బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి నిర్వహిస్తున్న ఈసేవా కార్యక్రమాలను విని యోగించుకోవాలని అన్నారు ఈకార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సదా బర్మాల వెంకటేష్ షా కీర్ శివ సంతోష్ రెడ్డి మనోహర్ మరియు కంటికి వైద్యం చేయించుకున్న బాధితులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో ఓబీసీ కాలమ్ ను చేర్చాలి

- **ప్రతి కులానికి ఒక యూనిక్ కోడ్ కేటాయించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ డిమాండ్**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 11:** ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో ఓబీసీ కాలమ్ ను చేర్చి ప్రతి కులానికి ఒక యూనిక్ కోడ్ కేటాయించాలని కోరుతూ ఈరోజు ఇందిరాపార్క్ వద్ద జరిగిన "బీసీల ధర్మ పోరాట దీక్ష" లో పాల్గొని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణలో బీసీలను లెక్కించకుండా కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల వివక్ష చూపిస్తుందని అన్నారు. కుక్కలకు నక్కలకు లెక్కలు ఉంటాయి కానీ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు మాత్రం లెక్కలు లేవని అన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని అన్నారు. బీసీల లెక్కలు తేలితేనే బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ ఆర్థిక మరియు సామాజిక రంగాల్లో సముచిత వాటా కల్పించడానికి ప్రభుత్వాలకు సరైన మార్గాలు రూపొందించే



అవకాశం ఉంటుందని అన్నారు.

# ఆర్టీసీ బస్సు బీభత్సం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 11:** హైదరాబాద్ శివార్లలో బాటసింగారం వద్ద టీజీఎస్ఆర్టీసీ బస్సు బీభత్సం. అదుపుతప్పి పెట్రోల్ బంక్‌లోకి దూసుకెళ్లింది. వేగంగా వచ్చిన బస్సు బంక్‌లోని వాహనాలు, యంత్ర పరికరాలను ఢీకొనడంతో భారీగా నష్టం వాటిల్లింది. అయితే ఈ ప్రమాదంలో సిబ్బంది, ప్రయాణికులు



సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మేయర్ కొలగాని శ్రీనివాస్

- **అపోలో రీచ్ హాస్పిటల్ సహకారంతో 48వ డివిజన్‌లో ఉచిత వైద్య శిబిరం**

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 11:** నగర ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు.నగరంలోని 48వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ కర్రె పద్మ అనిల్ ఆధ్వర్యంలో, అపోలో రీచ్ హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. ప్రజలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.నగరంలో



ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు ఆరోగ్య పరిరక్షణకు కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని మేయర్ తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ ఆసుపత్రులు, వైద్యులు ముందుకు వచ్చి మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.ఈ వైద్య శిబిరంలో వైద్యులు ప్రజలకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు మరియు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గాజ రమా శివరాం, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, నాయకులు ఉప్పరపల్లి శ్రీనివాస్, పర్వతం మల్లేశం, అపోలో రీచ్ హాస్పిటల్ సిబ్బంది, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పాలిటెక్నిక్‌ల ప్రైవేటీకరణ ప్రసక్తే లేదు

రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కాలేజీలను ఆధునీకరించి, విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఆధునిక నైపుణ్య శిక్షణ అందించడంతో పాటు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని శక్తి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. పాలిటెక్నిక్‌లను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అనుసంధానం చేయాలన్న ప్రభుత్వ ప్రతిపాదనపై విద్యార్థులు, లెక్చరర్లలో నెలకొన్న సందేహాలను అసెంబ్లీ వేదికగా ఆయన నివృత్తి చేశారు. విద్యా శాఖపై లఘు చర్చను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించగా.. పలువురు సభ్యులు మాట్లాడారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ కాలేజీలపై మంత్రి వివేక్ గారు మాట్లాడారు.పాలిటెక్నిక్‌ల ప్రైవేటీకరణ ప్రసక్తే లేదని, అవి పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగుతాయని మంత్రి స్పష్టం చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ప్రస్తుతం ఉన్న AICTE గుర్తింపు కొనసాగుతుందని, E-CET పరీక్ష ద్వారా ఇంజినీరింగ్‌లో లేటరల్ ఎంట్రీ అవకాశాల్లో ఎలాంటి మార్పు ఉండదని చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.పాలిటెక్నిక్ కాలేజీలను సుమారు రూ.800 కోట్లతో ఆధునీకరించేందుకు ప్రతిపాదన రూపొందించామని మంత్రి తెలిపారు. రక్షణ, ఫార్మాస్యూటికల్స్ సహా భవిష్యత్‌లో వేగంగా అభివృద్ధి చెందనున్న రంగాలకు అవసరమైన కొత్త నైపుణ్యాలను విద్యార్థులకు అందించాలన్నదే ఈ ఆధునీకరణ లక్ష్యమన్నారు. ఇప్పటికే ఉన్న కోర్సులను తొలగించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, ప్రస్తుతం కొనసాగుతున్న అన్ని కోర్సులు కొనసాగుతాయని స్పష్టం చేశారు.పరిశ్రమలకు అవసరమైన కొత్త స్కిల్‌సెట్స్‌కు అనుగుణంగా అదనపు కోర్సులు, ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందిస్తామని తెలిపారు. అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలను పొందాలనుకునే విద్యార్థులకు అవసరమైన అదనపు నైపుణ్యాలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.పాలిటెక్నిక్‌ల ఫీజుల విషయంలో మార్పులు వస్తాయన్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి తెలిపారు. విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం మోపే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. శిక్షణ సమయంలో విద్యార్థులకు రూ.2వేల స్టైపెండ్ అందించే విషయాన్ని ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రకటించారని గుర్తుచేశారు.పాలిటెక్నిక్‌లను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడం వల్ల ప్రభుత్వ లెక్చరర్ల ఉద్యోగ హోదా మారుతుందన్న ఆందోళన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా వారి హోదా కొనసాగుతుందని, ప్రమోషన్లలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.పాలిటెక్నిక్‌లకు సంబంధించిన అంశాలపై విద్యార్థులు, లెక్చరర్లతో చర్చించేందుకు కమిటీని ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. కేశవరావు ఆధ్వర్యంలోని కమిటీ వారితో చర్చలు జరుపుతోందని చెప్పారు. GO నంబర్ 97పై కూడా అన్ని వర్గాలతో చర్చించి, అవసరమైతే మార్పులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.రాష్ట్రంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల (ఏటీసీలు) ఆధునీకరణకు సుమారు రూ.4 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో ఐటీఐలను ఆధునీకరించే ప్రక్రియ చేపట్టామని, ఇందుకోసం రూ.2,500 కోట్ల పెట్టుబడితో 65 ఏటీసీలను ఏర్పాటు చేశామని చెప్పారు. మరో 54 ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మల్లెపల్లిలోని ఏటీసీలను ప్రజాప్రతినిధులు స్వయంగా సందర్శించి అక్కడి ఆధునిక సదుపాయాలు, శిక్షణా విధానాలను పరిశీలించాలని మంత్రి కోరారు. తెలంగాణలో భారీ పెట్టుబడులు వస్తున్న నేపథ్యంలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులు అవసరమవుతున్నాయని మంత్రి తెలిపారు. గత ఏడాది జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో రూ.5.70 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు. పెట్టుబడులకు అనుగుణంగా నైపుణ్యమున్న యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఏటీసీల్లో కొత్త కరిక్యులమ్‌ను రూపొందించామని తెలిపారు. కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరికి ఈ కరిక్యులమ్‌ను వివరించగా, ఆయనతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మిక శాఖ మంత్రులు కూడా ప్రశంసించారని చెప్పారు. దేశవ్యాప్తంగా ఇదే తరహా కరిక్యులమ్ రూపొందించేందుకు తనను కమిటీకి ఛైర్మన్‌గా నియమించారని మంత్రి తెలిపారు.PM SETU పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ప్రైవేటు పరిశ్రమల భాగస్వామ్యంతో నైపుణ్య శిక్షణా కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఒక్కో క్లస్టర్ కేటాయించగా, తెలంగాణకు నాలుగు క్లస్టర్లు మంజూరయ్యాయని చెప్పారు. వీటి ద్వారా రాష్ట్రానికి సుమారు రూ.1,000 కోట్ల మేర ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.ఏటీసీల్లో శిక్షణ పూర్తి చేసిన విద్యార్థుల్లో ఈ ఏడాది సుమారు 99 శాతం మందికి ప్లేస్‌మెంట్లు లభించాయని మంత్రి తెలిపారు. ఏటీసీ విద్యార్థులకు రూ.2,000 స్టైపెండ్ అందించే విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని చెప్పారు.తెలంగాణ యువతకు జర్మనీ, జపాన్ తదితర దేశాల్లో మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. జర్మన్, జపనీస్ భాషలతో పాటు అవసరమైన నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి విదేశీ ఉద్యోగాలకు అనుసంధానం చేస్తున్నామని చెప్పారు.జర్మనీలో సుమారు 5 లక్షల ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, వాటిని తెలంగాణ యువత అందిపుచ్చుకునేలా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. విదేశాల్లో ఉద్యోగాలు, పాస్‌పోర్టులు ఇప్పిస్తామని చెప్పి ప్రైవేటు ఏజెన్సీలు యువతను మోసం చేస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వ ఆధ్వర్యంలోని టామ్‌కామ్ ద్వారా నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాలను అనుసంధానం చేస్తున్నామని మంత్రి చెప్పారు.చెన్నూరు నియోజకవర్గంలోని మందమర్రి సింగరేణి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో సుమారు 75 మంది యువతకు జర్మన్ భాషలో శిక్షణ ఇస్తున్నామని మంత్రి తెలిపారు. వారు ప్రస్తుతం A2 స్థాయి వరకు శిక్షణ పొందారని, మరో మూడు, నాలుగు నెలల్లో B2 స్థాయికి చేరుకున్న తర్వాత సుమారు రూ.25 లక్షల వేతనంతో ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రయత్నం జరుగుతోందని చెప్పారు.ఏటీసీలు ఉన్న ప్రతి నియోజకవర్గంలో 50 నుంచి 100 మంది యువతను సిద్ధం చేస్తే వారికి అవసరమైన భాషా శిక్షకులను అందించి శిక్షణ ఇప్పించేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని ఎమ్మెల్యేలకు సూచించారు.జపాన్ పర్యటనలో హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో ఒప్పందం చేసుకున్నామని మంత్రి తెలిపారు. వొకేషనల్ ట్రైనింగ్, విద్యార్థుల ఎక్స్ఛేంజ్ కార్యక్రమాల ద్వారా తెలంగాణ విద్యార్థులకు అంతర్జాతీయ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.జర్మనీ, జపాన్, యూరప్ దేశాల్లో వృద్ధుల జనాభా పెరుగుతున్న నేపథ్యంలో నైపుణ్యమున్న యువ మానవ వనరులకు డిమాండ్ పెరుగుతోందని తెలిపారు. ఈ అవకాశాలను తెలంగాణ యువతకు అందించేందుకు ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.పాలిటెక్నిక్ కాలేజీల భూములను ప్రభుత్వం విక్రయిస్తుందంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని మంత్రి అన్నారు. కొత్తగా ఏర్పాటు చేయబోయే 54 ఏటీసీల కోసం రాష్ట్ర ప్రభుత్వం 282 ఎకరాల భూమిని కేటాయించిందని తెలిపారు.ఒకవైపు ఏటీసీల ఏర్పాటు కోసం ప్రభుత్వం భూములు కేటాయిస్తుంటే, మరోవైపు భూములను అమ్మేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. విద్యార్థులు, లెక్చరర్లు, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. పాలిటెక్నిక్‌ల ఆధునీకరణకు CSR నిధులను వినియోగించడం వల్ల ప్రైవేటీకరణ జరుగుతుందన్న వాదనలో వాస్తవం లేదని మంత్రి తెలిపారు. పరిశ్రమలు తమ CSR నిధుల్లో భాగంగా విద్య, నైపుణ్యాభివృద్ధి రంగాలకు నిధులు అందించవచ్చని చెప్పారు. CSR నిధులను పాలిటెక్నిక్‌ల ఆధునీకరణకు వినియోగించినా వాటి నిర్వహణ, నియంత్రణ రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటుందని స్పష్టం చేశారు.విద్యా సంస్థల్లో పరిశ్రమల భాగస్వామ్యం కొత్తదేమీ కాదని మంత్రి పేర్కొన్నారు. పరిశ్రమలకు అవసరమైన స్కిల్‌సెట్స్‌ను ముందుగానే గుర్తించి, వాటికి అనుగుణంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తే వారికి వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు.ఐఐటీ హైదరాబాద్‌లో బీవీఆర్ మోహన్ రెడ్డి, చెన్నై ఐఐటీలో పవన్ గోయంకా వంటి ప్రైవేటు రంగానికి చెందిన వ్యక్తులు బోర్డు స్థాయిలో ఛైర్మన్లుగా ఉన్నారని మంత్రి ఉదాహరించారు. పరిశ్రమల నుంచి వచ్చే నైపుణ్య అవసరాలను విద్యా సంస్థలు అర్థం చేసుకుని విద్యార్థులను అందుకు అనుగుణంగా తీర్చిదిద్దితే, శిక్షణ పూర్తయిన వెంటనే ఉద్యోగ అవకాశాలు లభించేలా చేయవచ్చని చెప్పారు.విద్యార్థులకు మంచి విద్య, ఆధునిక నైపుణ్యాలు, మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. పాలిటెక్నిక్‌ల ఆధునీకరణ, ఏటీసీల అభివృద్ధి, ఐటీఐల ఆధునీకరణ, పరిశ్రమల భాగస్వామ్యం, విదేశీ ఉద్యోగ అవకాశాల అనుసంధానం ద్వారా తెలంగాణ యువతను భవిష్యత్ ఉద్యోగ మార్కెట్‌కు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

పాలిటెక్నిక్‌ల ప్రైవేటీకరణ ప్రసక్తే లేదు రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కాలేజీలను ఆధునీకరించి, విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఆధునిక నైపుణ్య శిక్షణ అందించడంతో పాటు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని శక్తి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. పాలిటెక్నిక్‌లను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అనుసంధానం చేయాలన్న ప్రభుత్వ ప్రతిపాదనపై విద్యార్థులు, లెక్చరర్లలో నెలకొన్న సందేహాలను అసెంబ్లీ వేదికగా ఆయన నివృత్తి చేశారు. విద్యా శాఖపై లఘు చర్చను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించగా.. పలువురు సభ్యులు మాట్లాడారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ కాలేజీలపై మంత్రి వివేక్ గారు మాట్లాడారు.పాలిటెక్నిక్‌ల ప్రైవేటీకరణ ప్రసక్తే లేదని, అవి పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగుతాయని మంత్రి స్పష్టం చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ప్రస్తుతం ఉన్న AICTE గుర్తింపు కొనసాగుతుందని, E-CET పరీక్ష ద్వారా ఇంజినీరింగ్‌లో లేటరల్ ఎంట్రీ అవకాశాల్లో ఎలాంటి మార్పు ఉండదని చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.పాలిటెక్నిక్ కాలేజీలను సుమారు రూ.800 కోట్లతో ఆధునీకరించేందుకు ప్రతిపాదన రూపొందించామని మంత్రి తెలిపారు. రక్షణ, ఫార్మాస్యూటికల్స్ సహా భవిష్యత్‌లో వేగంగా అభివృద్ధి చెందనున్న రంగాలకు అవసరమైన కొత్త నైపుణ్యాలను విద్యార్థులకు అందించాలన్నదే ఈ ఆధునీకరణ లక్ష్యమన్నారు. ఇప్పటికే ఉన్న కోర్సులను తొలగించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, ప్రస్తుతం కొనసాగుతున్న అన్ని కోర్సులు కొనసాగుతాయని స్పష్టం చేశారు.పరిశ్రమలకు అవసరమైన కొత్త స్కిల్‌సెట్స్‌కు అనుగుణంగా అదనపు కోర్సులు, ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందిస్తామని తెలిపారు. అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలను పొందాలనుకునే విద్యార్థులకు అవసరమైన అదనపు నైపుణ్యాలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.పాలిటెక్నిక్‌ల ఫీజుల విషయంలో మార్పులు వస్తాయన్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి తెలిపారు. విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం మోపే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. శిక్షణ సమయంలో విద్యార్థులకు రూ.2వేల స్టైపెండ్ అందించే విషయాన్ని ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రకటించారని గుర్తుచేశారు.పాలిటెక్నిక్‌లను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడం వల్ల ప్రభుత్వ లెక్చరర్ల ఉద్యోగ హోదా మారుతుందన్న ఆందోళన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా వారి హోదా కొనసాగుతుందని, ప్రమోషన్లలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.పాలిటెక్నిక్‌లకు సంబంధించిన అంశాలపై విద్యార్థులు, లెక్చరర్లతో చర్చించేందుకు కమిటీని ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. కేశవరావు ఆధ్వర్యంలోని కమిటీ వారితో చర్చలు జరుపుతోందని చెప్పారు. GO నంబర్ 97పై కూడా అన్ని వర్గాలతో చర్చించి, అవసరమైతే మార్పులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.రాష్ట్రంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల (ఏటీసీలు) ఆధునీకరణకు సుమారు రూ.4 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో ఐటీఐలను ఆధునీకరించే ప్రక్రియ చేపట్టామని, ఇందుకోసం రూ.2,500 కోట్ల పెట్టుబడితో 65 ఏటీసీలను ఏర్పాటు చేశామని చెప్పారు. మరో 54 ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మల్లెపల్లిలోని ఏటీసీలను ప్రజాప్రతినిధులు స్వయంగా సందర్శించి అక్కడి ఆధునిక సదుపాయాలు, శిక్షణా విధానాలను పరిశీలించాలని మంత్రి కోరారు. తెలంగాణలో భారీ పెట్టుబడులు వస్తున్న నేపథ్యంలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులు అవసరమవుతున్నాయని మంత్రి తెలిపారు. గత ఏడాది జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో రూ.5.70 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు. పెట్టుబడులకు అనుగుణంగా నైపుణ్యమున్న యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఏటీసీల్లో కొత్త కరిక్యులమ్‌ను రూపొందించామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇదే తరహా కరిక్యులమ్ రూపొందించేందుకు తనను కమిటీకి ఛైర్మన్‌గా నియమించారని మంత్రి తెలిపారు.PM SETU పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ప్రైవేటు పరిశ్రమల భాగస్వామ్యంతో నైపుణ్య శిక్షణా కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఒక్కో క్లస్టర్ కేటాయించగా, తెలంగాణకు నాలుగు క్లస్టర్లు మంజూరయ్యాయని చెప్పారు. వీటి ద్వారా రాష్ట్రానికి సుమారు రూ.1,000 కోట్ల మేర ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.ఏటీసీల్లో శిక్షణ పూర్తి చేసిన విద్యార్థుల్లో ఈ ఏడాది సుమారు 99 శాతం మందికి ప్లేస్‌మెంట్లు లభించాయని మంత్రి తెలిపారు. ఏటీసీ విద్యార్థులకు రూ.2,000 స్టైపెండ్ అందించే విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని చెప్పారు.తెలంగాణ యువతకు జర్మనీ, జపాన్ తదితర దేశాల్లో మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. జర్మన్, జపనీస్ భాషలతో పాటు అవసరమైన నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి విదేశీ ఉద్యోగాలకు అనుసంధానం చేస్తున్నామని చెప్పారు.జర్మనీలో సుమారు 5 లక్షల ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, వాటిని తెలంగాణ యువత అందిపుచ్చుకునేలా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. విదేశాల్లో ఉద్యోగాలు, పాస్‌పోర్టులు ఇప్పిస్తామని చెప్పి ప్రైవేటు ఏజెన్సీలు యువతను మోసం చేస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వ ఆధ్వర్యంలోని టామ్‌కామ్ ద్వారా నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాలను అనుసంధానం చేస్తున్నామని మంత్రి చెప్పారు.చెన్నూరు నియోజకవర్గంలోని మందమర్రి సింగరేణి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో సుమారు 75 మంది యువతకు జర్మన్ భాషలో శిక్షణ ఇస్తున్నామని మంత్రి తెలిపారు. వారు ప్రస్తుతం A2 స్థాయి వరకు శిక్షణ పొందారని, మరో మూడు, నాలుగు నెలల్లో B2 స్థాయికి చేరుకున్న తర్వాత సుమారు రూ.25 లక్షల వేతనంతో ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. ఏటీసీలు ఉన్న ప్రతి నియోజకవర్గంలో 50 నుంచి 100 మంది యువతను సిద్ధం చేస్తే వారికి అవసరమైన భాషా శిక్షకులను అందించి శిక్షణ ఇప్పించేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని ఎమ్మెల్యేలకు సూచించారు.జపాన్ పర్యటనలో హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో ఒప్పందం చేసుకున్నామని మంత్రి తెలిపారు. వొకేషనల్ ట్రైనింగ్, విద్యార్థుల ఎక్స్ఛేంజ్ కార్యక్రమాల ద్వారా తెలంగాణ విద్యార్థులకు అంతర్జాతీయ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.జర్మనీ, జపాన్, యూరప్ దేశాల్లో వృద్ధుల జనాభా పెరుగుతున్న నేపథ్యంలో నైపుణ్యమున్న యువ మానవ వనరులకు డిమాండ్ పెరుగుతోందని తెలిపారు. ఈ అవకాశాలను తెలంగాణ యువతకు అందించేందుకు ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.పాలిటెక్నిక్ కాలేజీల భూములను ప్రభుత్వం విక్రయిస్తుందంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని మంత్రి అన్నారు. కొత్తగా ఏర్పాటు చేయబోయే 54 ఏటీసీల కోసం రాష్ట్ర ప్రభుత్వం 282 ఎకరాల భూమిని కేటాయించిందని తెలిపారు.ఒకవైపు ఏటీసీల ఏర్పాటు కోసం ప్రభుత్వం భూములు కేటాయిస్తుంటే, మరోవైపు భూములను అమ్మేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. విద్యార్థులు, లెక్చరర్లు, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. పాలిటెక్నిక్‌ల ఆధునీకరణకు CSR నిధులను వినియోగించడం వల్ల ప్రైవేటీకరణ జరుగుతుందన్న వాదనలో వాస్తవం లేదని మంత్రి తెలిపారు. పరిశ్రమలు తమ CSR నిధుల్లో భాగంగా విద్య, నైపుణ్యాభివృద్ధి రంగాలకు నిధులు అందించవచ్చని చెప్పారు. CSR నిధులను పాలిటెక్నిక్‌ల ఆధునీకరణకు వినియోగించినా వాటి నిర్వహణ, నియంత్రణ రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటుందని స్పష్టం చేశారు. పాలిటెక్నిక్‌ల ఆధునీకరణ, ఏటీసీల అభివృద్ధి, ఐటీఐల ఆధునీకరణ, పరిశ్రమల భాగస్వామ్యం, విదేశీ ఉద్యోగ అవకాశాల అనుసంధానం ద్వారా తెలంగాణ యువతను భవిష్యత్ ఉద్యోగ మార్కెట్‌కు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

## పాలిటెక్నిక్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రసక్తే లేదు: సీఎం రేవంత్ రెడ్డి

- **పాలిటెక్నిక్‌లను యంగ్ ఇండియా యూనివర్సిటీ పరిధిలోకి తీసుకెళ్తున్నాం.. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక విద్య**
- **ఐటీఐలను ఏటీసీలుగా మార్చినట్లే పాలిటెక్నిక్‌లలో ఆధునిక నైపుణ్య శిక్షణ.. విద్యార్థుల భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 11:**

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తారంటూ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాలిటెక్నిక్ కళాశాలల ప్రైవేటీకరణ అనే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ప్రభుత్వ ఆధీనంలో ఏ విధంగా కొనసాగుతున్నాయో అదే విధంగా కొనసాగుతాయని తెలిపారు. కేవలం పాలిటెక్నిక్ కళాశాలలను టెక్నికల్ ఎడ్యుకేషన్ పరిధి నుంచి యంగ్ ఇండియా యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువస్తున్నామని చెప్పారు.సాంకేతిక విద్యను పరిశ్రమల అవసరాలకు అనుసంధానం చేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని సీఎం పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో పాటు పరిశ్రమల భాగస్వామ్యంతో ఆధునిక ల్యాబొరేటరీలు, పరికరాలు, శిక్షణా సదుపాయాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

### ఐటీఐలను ఏటీసీలుగా మార్చినంత మాత్రాన ప్రైవేటీకరణ కాదు

ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా (ఏటీసీలు) మార్చి టాటా సహకారంతో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని సీఎం వివరించారు. ఐటీఐలను ఏటీసీలుగా మార్చినంత మాత్రాన వాటిని ప్రైవేటుపరం చేసినట్లేనా అని ప్రశ్నించారు. ఏటీసీల్లో చదివే విద్యార్థులకు ప్రతి నెల రూ.2 వేల స్కాలర్‌షిప్ అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ప్రభుత్వం మంచి సంకల్పంతో పనిచేస్తుంటే కొంతమంది విద్యార్థుల్లో అపోహలు కలిగిస్తున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. భూములు అమ్ముకుంటారని, ఉద్యోగాలు పోతాయని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వాస్తవానికి ప్రభుత్వం అదనంగా 282 ఎకరాల రెవెన్యూ భూమిని ఏటీసీలకు బదలాయించిందని తెలిపారు. ఒక్కో ఏటీసీపై సుమారు రూ.46 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు.

### ఆధునిక కోర్సులు.. మెరుగైన ఉపాధి అవకాశాలు

AI, రోబోటిక్స్, సెమీ కండక్టర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలకు అనుగుణంగా పాలిటెక్నిక్ కోర్సులను ఆధునీకరిస్తామని సీఎం తెలిపారు. విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌లు, ప్రాక్టికల్ ట్రైనింగ్ అవకాశాలను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.సాంకేతిక విద్య–నైపుణ్యాభివృద్ధి విభాగాల సమన్వయంతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లోని మౌలిక వసతులు, ల్యాబ్‌లు, పరికరాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధిపైనా ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ తపన అని స్పష్టం చేశారు.

### అపోహలు తొలగిస్తాం.. అవసరమైతే జీవోలో సవరణలు

పాలిటెక్నిక్ కళాశాలలపై విద్యార్థుల్లో నెలకొన్న అపోహలను తొలగిస్తామని సీఎం చెప్పారు. జీవోలో ఏమైనా సవరణలు అవసరమైతే పరిశీలించి చేస్తామని తెలిపారు. AICTE అనుమతులపై వస్తున్న సందేహాలపైనా స్పష్టత ఇస్తూ, స్కిల్స్ యూనివర్సిటీకి అవసరమైన అప్రూవల్ తీసుకొస్తామని అన్నారు. మాసబ్‌ట్యాంక్ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుకున్న హరీశ్‌రావు ఇప్పుడు అదే వ్యవస్థను ముందుకు వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని సీఎం ఆరోపించారు. పేద విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి అన్యాయం జరగనివ్వబోమని స్పష్టం చేశారు. పేద పిల్లల భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు.రాజకీయ ప్రయోజనాల కోసం కొన్ని రాజకీయ పార్టీలు విద్యార్థుల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని సీఎం అన్నారు. ఇలాంటి చర్యలను విద్యార్థులు, ప్రజలు అడ్డుకోవాలని రేవంత్ రెడ్డి కోరారు.

### ఫీజు రీయింబర్స్‌మెంట్ కాంగ్రెస్ పేటెంట్

ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పష్టమైన నిబద్ధత ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కాంగ్రెస్ పేటెంట్ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అధికారాన్ని వీడే సమయంలో విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో రూ.5,430 కోట్ల బకాయిలను తమ ప్రభుత్వంపై వదిలి వెళ్లిందని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం చెల్లించకుండా వెళ్లిన బకాయిల్లో ఇప్పటివరకు రూ.1,410 కోట్లను తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు దూరం కాకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

### జెన్యూన్ కాలేజీలకే ఫీజు రీయింబర్స్‌మెంట్

విజిలెన్స్ విచారణ పేరుతో గత ప్రభుత్వం కాలేజీలను ఇబ్బందులకు గురిచేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఆ విచారణ నివేదిక ఇప్పటివరకు ఏం తేల్చిందో ఎవరికీ తెలియదన్నారు. నచ్చిన కళాశాలలకు ఫీజులు పెంచి, నచ్చని కళాశాలలను పక్కన పెట్టారని విమర్శించారు. పదేళ్లపాటు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోయినా గతంలో ఎవరూ ప్రశ్నించలేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.జెన్యూన్ కళాశాలలకు మాత్రమే ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తామని సీఎం స్పష్టం చేశారు. కేంద్రం నుంచి నిధులు పొందాలంటే కేంద్ర ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం విద్యార్థుల కోసం తప్ప కాలేజీ యాజమాన్యాల కోసం కాదని స్పష్టం చేశారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణలో క్లీన్‌చిట్ పొందిన కళాశాలలకే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందన్నారు.కొన్ని విద్యాసంస్థల ఆర్థిక లావాదేవీలపై కూడా సీఎం ప్రశ్నలు లేవనెత్తారు. ఒక యూనివర్సిటీ ఖాతాలో రూ.400 కోట్లకు పైగా ఉన్నాయని పేర్కొంటూ, విద్యను వ్యాపారంగా మార్చడం సరికాదన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఒక కళాశాలలోకి ప్రభుత్వ అధికారులు వెళ్లకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. విద్యార్థుల ప్రయోజనాలకు విరుద్ధంగా రాజకీయ ప్రయోజనాల కోసం చేసే ప్రయత్నాలను అడ్డుకోవాలని సీఎం కోరారు.

### ఫామ్‌హౌస్ కుట్రలు తెలంగాణలో చెల్లవు

పేద విద్యార్థులకు మంచి చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే కొందరు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వారి పిల్లలు విదేశాల్లో చదువుకుంటూ, పేద విద్యార్థులకు విద్యావకాశాలు కల్పించే ప్రభుత్వ చర్యలను అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల బాధలను తన బాధగా భావించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని సీఎం తెలిపారు. అయితే కేసీఆర్, కేటీఆర్ మాత్రం అధికారం కోల్పోయిన తమ బాధనే తెలంగాణ ప్రజల బాధగా భావిస్తున్నారని విమర్శించారు.టీషర్టు వేసుకున్నంత మాత్రాన యువకులు కాలేరని, కొందరు పుట్టుకతోనే వృద్ధులని శ్రీశ్రీ ఏనాడో చెప్పారని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేందుకు ఫామ్‌హౌస్ నుంచి జరుగుతున్న కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని సీఎం పిలుపునిచ్చారు. ఫామ్‌హౌస్ కుట్రలు తెలంగాణలో చెల్లవని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# లుంబినీ పార్క్‌లో రీఫ్లో CRT జీరో డిశ్చార్జ్ టాయిలెట్ యూనిట్ ప్రారంభం




- హైదరాబాద్‌లో తొలిసారిగా ఆధునిక సాంకేతికతతో జీరో డిశ్చార్జ్ పబ్లిక్ టాయిలెట్
- పర్యావరణహిత సాంకేతికతతో లుంబినీ పార్క్‌లో ఆధునిక పబ్లిక్ టాయిలెట్
- హైదరాబాద్‌ను ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చి దిద్దడంలో మరో ముందడుగు: మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు
- గేట్స్ ఫౌండేషన్ - రీఫ్లో భాగస్వామ్యంతో ఆధునిక టాయిలెట్ యూనిట్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 11:** హైదరాబాద్‌లో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు పరిశుభ్రమైన, ఆధునిక సౌకర్యాలను అందించాలనే లక్ష్యంతో లుంబిని పార్క్‌లో ఏర్పాటు చేసిన Reflow CRT (Circular Resource Technol-ogy) Zero Discharge Toilet Unitను రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు.

### ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ...

తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పబ్లిక్ టాయిలెట్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. బిల్ & మెలిండా గేట్స్ ఫౌండేషన్, రీఫ్లో సంస్థల భాగస్వామ్యంతో లుంబినీ పార్కులో ఈ ఆధునిక సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.కొత్త టెక్నాలజీ, అధునాతన హైజీన్ ప్రమాణాలతో రూపొందించిన ఈ టాయిలెట్‌ను ప్రజలు ఎలాంటి ఛార్జీ లేకుండా ఉచితంగా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఇందులో వినియోగించిన నీరు, వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించే రీసైక్లింగ్ టెక్నాలజీ వినియోగించడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత అని పేర్కొన్నారు.

### హైదరాబాద్‌లో రెండు ఆధునిక టాయిలెట్ల ఏర్పాటు

కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టులో భాగంగా హైదరాబాద్‌లో రెండు ఆధునిక టాయిలెట్లను ఏర్పాటు చేసేందుకు గేట్స్ ఫౌండేషన్ ముందుకు రావడం అభినందనీయమని మంత్రులు అన్నారు.ప్రజారోగ్యం, పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.

### హైదరాబాద్‌ను ఇన్నోవేషన్ హబ్‌గా అభివృద్ధి చేస్తాం

రీఫ్లో సంస్థ అందిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణకు చెందిన టీ-వర్క్స్ ద్వారా ఇక్కడే ప్రోటోటైపింగ్ చేసి, భవిష్యత్తులో ఈ టెక్నాలజీని ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలకు కూడా అందించే విధంగా హైదరాబాద్‌ను ఒక ఇన్నోవేషన్ కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.ఈ సాంకేతికతను మరింత విస్తరించేందుకు గేట్స్ ఫౌండేషన్ తమ సహకారాన్ని కొనసాగిస్తామని హామీ ఇవ్వడం సంతోషకరమని అన్నారు. రీఫ్లో సంస్థ కూడా పూర్తి స్థాయిలో సాంకేతిక సహకారం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు.

### ఆధునిక టెక్నాలజీకి హైదరాబాద్ ప్రధాన కేంద్రం

కొత్త ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి హైదరాబాద్‌ను దేశంలోనే ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో ఈ ప్రాజెక్టు మరో ముఖ్యమైన ముందడుగు అని మంత్రులు పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు, పరిశుభ్రమైన వాతావరణం అందించేందుకు ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్యంతో వినూత్న ప్రాజెక్టులను ప్రోత్సహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న బిల్ & మెలిండా గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులకు, రీఫ్లో సంస్థకు చెందిన అభిషేక్, టీ-వర్క్స్ సీఈఓతో పాటు వారి బృందాలకు మంత్రులు ప్రత్యేకంగా అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గేట్స్ ఫౌండేషన్, రీఫ్లో, టీ-వర్క్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# పాడి రంగం బలోపేతానికి ప్రజా ప్రభుత్వం చర్యలు – మంత్రి వాకిటి శ్రీహరి

- పాడి రైతులకు గిట్టుబాటు ధర.. గోపాలమిత్రలకు సంక్షేమ సౌకర్యాలు
- మధిర, కొడంగల్‌లో సెర్ఫ్ భాగస్వామ్యంతో పాడి గేదెల పంపిణీ
- పశుసంవర్ధక శాఖలో 1100 మందికిపైగా ఉద్యోగులకు ప్రమోషన్లు.. పారదర్శకంగా బదిలీలు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 11:** రాష్ట్రంలో పాడి పరిశ్రమను మరింత బలోపేతం చేసి, పాడి రైతులకు మెరుగైన ఆదాయం కల్పించడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.శుక్రవారం శాసనసభలో సభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, గండ్ర సత్యనారాయణ రావు, వీర్లపల్లి శంకరయ్యలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు.

### పెరుగుతున్న పాల ఉత్పత్తి-మంత్రి వాకిటి శ్రీహరి

రాష్ట్రంలో పాల ఉత్పత్తి క్రమంగా పెరుగుతోందని మంత్రి తెలిపారు. 2024–25లో 59.35 లక్షల టన్నులు, 2025–26లో 61.75 లక్షల టన్నుల పాల ఉత్పత్తి నమోదైందన్నారు. 2026–27లో ఆరు నెలల కాలానికి సుమారు 30 లక్షల టన్నుల పాల ఉత్పత్తి జరుగుతుందని ముందస్తు అంచనా ఉన్నట్లు వెల్లడించారు.

### పాడి రైతులకు గిట్టుబాటు ధర-మంత్రి వాకిటి శ్రీహరి

పాడి రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. 2026 ఆగస్టు 16 నుంచి గేదె పాలకు ప్రతి కిలో వెన్నకు రూ.914, ఆవు పాలకు ప్రతి కిలో వెన్నతో పాటు మొత్తం ఘనపదార్థాల ప్రాతిపదికన రూ.340 ధరలను నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు.రైతులకు నాణ్యమైన పాల సేకరణకు అనుగుణంగా గిట్టుబాటు ధరలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, పాడి రంగాన్ని గ్రామీణ కుటుంబాలకు స్థిరమైన ఆదాయ వనరుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు.

### మధిర, కొడంగల్‌లో పాడి గేదెల పంపిణీ-మంత్రి వాకిటి శ్రీహరి

పాడి రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా మధిర, కొడంగల్ నియోజకవర్గాల్లో సెర్ఫ్ భాగస్వామ్యంతో పాడి గేదెల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని మంత్రి తెలిపారు.పాడి పశువుల సంఖ్యను పెంచడంతో పాటు, రైతులకు నిరంతర ఆదాయం వచ్చేలా పాడి ఆధారిత జీవనోపాధిని ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు.

### గోపాలమిత్రల సంక్షేమానికి ప్రాధాన్యం-మంత్రి వాకిటి శ్రీహరి

పాడి రంగంలో క్షేత్రస్థాయిలో కీలక సేవలు అందిస్తున్న గోపాలమిత్రల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు.“గోపాలమిత్రలకు మెడిక్లెయిమ్, వ్యక్తిగత ప్రమాద బీమా, సకాలంలో గౌరవ వేతనం, శిక్షణ, సాంకేతిక సహాయం, పర్యవేక్షణ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు.పశువుల ఆరోగ్యం, పాడి రైతుల ప్రయోజనాలు, గ్రామీణ పాడి వ్యవస్థ బలోపేతంలో గోపాలమిత్రల పాత్ర కీలకమని మంత్రి అన్నారు.



### పశుసంవర్ధక శాఖలో ప్రమోషన్లు.. పారదర్శక బదిలీలు

పశుసంవర్ధక శాఖలో సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి తెలిపారు.1100 మందికిపైగా ఉద్యోగులకు ప్రమోషన్లు ఇచ్చి, బదిలీల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించామని వెల్లడించారు. ఉద్యోగుల సంక్షేమంతో పాటు శాఖ పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

### ఆక్సిటోసిన్ వినియోగంపై ప్రత్యేక ప్రతిపాదన లేదు-మంత్రి వాకిటి శ్రీహరి

పాడి పరిశ్రమలో ఆక్సిటోసిన్ ఇంజెక్షన్ల వినియోగాన్ని నిరోధించేందుకు ప్రస్తుతం ప్రభుత్వం వద్ద ప్రత్యేకమైన ప్రతిపాదన ఏదీ లేదని మంత్రి స్పష్టం చేశారు.అయితే పశువుల ఆరోగ్యం, పాల నాణ్యత, వినియోగదారుల భద్రత, పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.నందిని కంటే విజయ డెయిరీ ఎక్కువ ధర చెల్లిస్తోంది–మంత్రి వాకిటి శ్రీహరికర్ణాటకలోని నందిని డెయిరీతో పోలిస్తే తెలంగాణలో విజయ డెయిరీ ద్వారా పాడి రైతులకు ఎక్కువ ధరలు చెల్లిస్తున్నామని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.పాడి రైతుల ఆదాయాన్ని పెంచడం, పాల సేకరణ వ్యవస్థను బలోపేతం చేయడం, విజయ డెయిరీని మరింత బలోపేతం చేయడం ద్వారా తెలంగాణ పాడి రంగానికి కొత్త దిశను చూపిస్తామని మంత్రి పేర్కొన్నారు.“పాడి రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.. పాడి పరిశ్రమ బలోపేతమే గ్రామీణ ఆర్థికాభివృద్ధికి పునాది” అని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

# చెరువుల హద్దులకు రక్షణ కవచం...

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 11:** చెరువు నిండితే పల్లె పచ్చబడుతుందని, మత్స్యకారుడి వల నిండితే అతని కుటుంబంలో వెలుగులు విరుస్తాయని, అందుకే చెరువులు, కుంటలు, ఇతర జలవనరుల పరిరక్షణతోపాటు వాటిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల జీవనోపాధిని కాపాడటాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య అంశంగా భావిస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.చెరువుల పూర్తి నీటిమట్టం—ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) హద్దులను ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుతామని, జలవనరుల ఆక్రమణలను ఉపేక్షించబోమని ఆయన శాసన మండలి వేదికగా ప్రకటించారు.శుక్రవారం శాసన మండలిలో జరిగిన చర్చ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన అంశాలకు మంత్రి సమాధానమిచ్చారు. చెరువుల ఎఫ్‌టీఎల్ హద్దులు దెబ్బతిన్నా, జలవనరులు ఆక్రమణలకు గురైనా, వాటిపై ఆధారపడి జీవించే మత్స్యకార కుటుంబాలకు నష్టం వాటిల్లినా ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని చెప్పారు.సభ దృష్టికి తీసుకొచ్చిన నిర్దిష్ట సమస్యను నీటిపారుదల శాఖ అధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని మంత్రి ఆదేశించారు. వారం రోజుల్లోగా సంబంధిత చెరువును సందర్శించి, జలవనరుల పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలు, స్థానిక మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి అవసరమైన కార్యాచరణపై నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు.“చెరువులు, వాటి ఎఫ్‌టీఎల్ హద్దుల పరిరక్షణకు నేను సంపూర్ణంగా కట్టుబడి ఉన్నాను. ఎక్కడైనా ఎఫ్‌టీఎల్ హద్దులు దెబ్బతిన్నా, ఆక్రమణలు జరిగినా, మత్స్యకారులకు అన్యాయం వాటిల్లినా నిర్దిష్ట వివరాలను నా దృష్టికి తీసుకురండి. ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటుంది” అని మంత్రి సభకు భరోసా ఇచ్చారు.రాష్ట్రం ఏర్పడిన సమయంలో సుమారు 2,150గా ఉన్న మత్స్య సహకార సంఘాల సంఖ్య ప్రస్తుతం ఆరు వేలకు పైగా పెరిగిందని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా సంఘాల సభ్యత్వం సుమారు రెండు లక్షల నుంచి 6.5 లక్షలకు చేరిందని వివరించారు.చెరువులు, ఇతర జలవనరుల పరిరక్షణలో మత్స్య సహకార సంఘాలకు మరింత క్రియాశీలమైన పాత్ర కల్పిస్తూ సమగ్ర విధానాన్ని రూపొందించాలని సభ్యులు కోరారు. జలవనరుల ఆరోగ్యంతోనే మత్స్యకారుల జీవనోపాధి ముడిపడి ఉన్నందున, చెరువుల పర్యవేక్షణ, చేప పిల్లల సంరక్షణ, ఆక్రమణలు లేదా ఇతర ముప్పులను తక్షణమే ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో మత్స్యకార సంఘాలు స్థానిక సంరక్షకులుగా సమర్థవంతమైన పాత్ర పోషించగలవని సూచించారు.

### అన్ని చెరువులకు పరిరక్షణ కమిటీలు

రాష్ట్రంలోని అన్ని చెరువులకు పరిరక్షణ, నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసే ప్రక్రియను ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇటువంటి కమిటీలు పనిచేశాయని, అనంతర కాలంలో ఆ వ్యవస్థ నిలిచిపోయిందని తెలిపారు..చెరువుల పరిరక్షణకు అదనపు నిధులు అవసరమైతే వాటిని సమకూర్చేందుకు ప్రభుత్వం వెనుకాడబోదని స్పష్టం చేశారు. చెరువుల సంరక్షణ, ఎఫ్‌టీఎల్ హద్దుల పరిరక్షణ, మత్స్యకారుల జీవనోపాధికి భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్య అంశాలని పునరుద్ఘాటించారు.

### నెల్లికల్‌పై సభాముఖంగా విస్పష్టమైన హామీ


నల్లగొండ జిల్లాలోని నెల్లికల్ ఎత్తిపోతల పథకాన్ని డిసెంబర్ 2027 నాటికి సంపూర్ణంగా పూర్తి చేసి, సుమారు 24 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శాసన మండలి సాక్షిగా విస్పష్టమైన హామీ ఇచ్చారు. నెల్లికల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుగా గుర్తించిందని చెప్పారు.“సభాముఖంగా విస్పష్టమైన హామీ ఇస్తున్నాను. మొదటి దశను జూన్ 2027 కంటే ముందుగానే పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. డిసెంబర్ 2027 నాటికి మొత్తం ప్రాజెక్టును పూర్తి చేసి, 24 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తాం” అని మంత్రి స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో ఈ పథకం పనులకు కేవలం రూ.25.42 కోట్లు మాత్రమే విడుదలయ్యాయని మంత్రి తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటివరకు రూ.310.681 కోట్లు విడుదల చేసి, దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న ప్రాజెక్టు పనులకు వేగం పెంచిందన్నారు.తాను స్వయంగా రెండుసార్లు ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించానని, నీటిపారుదల శాఖ కార్యదర్శి కూడా రెండుసార్లు సందర్శించి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారని తెలిపారు. నెల్లికల్ ప్రాజెక్టును పూర్తి చేసి రైతుల దశాబ్దాల నిరీక్షణకు తెరదించాలన్నది ప్రభుత్వ సంకల్పమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు.

### ఆహార భద్రత నుంచి పోషక భద్రత దిశగా...

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రస్తుతం అందిస్తున్న బియ్యం, గోధుమలు, చక్కెరతోపాటు మరికొన్ని నిత్యావసర సరుకులను పంపిణీ చేసే ప్రతిపాదనను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో ప్రొఫెసర్ ఎం.కోదండరామ్‌తోపాటు పలువురు సభ్యులు చేసిన సూచనలపై మంత్రి స్పందించారు. పీడీఎస్ పరిధిలోకి అదనపు సరుకులను తీసుకురావడం ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని, అందుకు అవసరమయ్యే ఆర్థిక భారాన్ని సమగ్రంగా అంచనా వేస్తున్నామని తెలిపారు.“అదనపు నిత్యావసర సరుకుల పంపిణీ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఆర్థిక ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నాం. ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది” అని మంత్రి స్పష్టం చేశారు.సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వం ఆహార భద్రతను కల్పిస్తోందని, అయితే పేద కుటుంబాలకు పోషక భద్రతను అందించాలంటే పప్పులు, వంట నూనెలు వంటి సరుకులను కూడా చౌకధరల దుకాణాల ద్వారా పంపిణీ చేయాలని సభ్యులు సూచించారు.దీనివల్ల పేదల ఆహారంలో పోషక విలువలు పెరగడంతోపాటు రాష్ట్రంలో పప్పుధాన్యాలు, నూనెగింజల సాగుకు ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. చౌకధరల దుకాణాల ఆర్థిక స్థిరత్వం మెరుగుపడి, భవిష్యత్తులో అవి “పేదల సూపర్ బజార్లు”గా చెందే అవకాశం ఉంటుందని సభ్యులు అభిప్రాయపడ్డారు.

# ఇండోనేషియాలో భారీ భూకంపం..

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 11:** ఇండోనేషియాలోని జావా ద్వీపంలో శనివారం 6.2 తీవ్రతతో శక్తివంతమైన భూకంపం సంభవించింది. జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ ప్రకారం.. భూకంప కేంద్రం 376 కిలోమీటర్ల లోతులో ఉంది. డీప్-ఫోకస్ భూకంపం కావడంతో ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన తక్షణ సమాచారం అందలేదు. ప్రాణ భయంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. కాగా, మలుకు ద్వీపం సమీపంలోని బండా సముద్రంలో శుక్రవారం 6.2 తీవ్రతతో మరో భూకంపం



సంభవించిన విషయం తెలిసిందే.

భారత ఎన్నికల సంఘం
Election Commission of India
(ECI)

# S.I.R. నోటీసు రిప్లై - UFERWAS టీమ్




భారత ఎన్నికల సంఘం (ECI) రాష్ట్ర అధికారులను వోటర్లకు జారీ చేసిన నోటీసులను వెబ్‌సైట్‌లో ఉంచాలని ఆదేశించింది. అనుగుణంగా, ఆ నోటీసులను 'CEOTelangana.NIC.in' వెబ్‌సైట్‌లో ఉంచారు. అయితే, వీటిని ఎలా చూడాలి అనే సందేహాలు ప్రజల్లో చాలా ఉన్నాయి.




మీ నోటీసును ఆన్‌లైన్‌లో చెక్ చేయండి

## నోటీసును ఎక్కడ, ఎలా చూడాలి?

CEOTelangana.NIC.in లేదా ECI పోర్టల్‌లో విజిట్ చేయండి

చెక్ చేయండి
• ధృవీకరించండి

1. ఎలక్ట్రికల్ శాఖల (ఎన్నికల విభాగాల) అధికారుల నోటీసును ముందుగా ECI అధికారిక పోర్టల్‌లో లేదా 'CEOTelangana.NIC.in' వెబ్‌సైట్‌లో చూడవచ్చు.
2. వెబ్‌సైట్ ఓపెన్ చేసిన తర్వాత, మీ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ స్టేషన్‌ను, మీరు నివసించే ప్రాంతాన్ని ఎంచుకోవాలి.
3. ఆ తరువాత, సిర్ నోటీసులకు సంబంధించిన ఆప్షన్‌ను ఎంచుకోవాలి.
4. మీరు పుష్పటికి ఓటరుగా నమోదు అయి ఉంటే, EPIC కార్డు నంబర్ ఆధారంగా నోటీసును చూడవచ్చు.
5. నోటీసు మీ పేరుతో ఉంటే, అందులో నోటీసు ఇచ్చిన కారణం, విచారణ తేదీ, సంబంధిత ERO మరియు AERO వివరాలు, అలాగే BLO కు సంబంధించిన సమాచారం ఉంటుంది.
6. దాన్ని జాగ్రత్తగా చదివి, తగిన ఆధారాలను సమర్పించాలి.
7. ECI వెబ్‌సైట్‌లో ప్రత్యేకమైన అనామలీల జాబితా కూడా ఉంది. అందులో ఎవరికి ఏ విధమైన తేడాలు ఉన్నాయో వివరాలు పొందుపరిచారు. వారికి కూడా నోటీసు వస్తుందా? లేదా అనేది కూడా తెలుసుకోవచ్చు.
8. ప్రతి ఓటరు నోటీసు అందుకున్న వెంటనే దానిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చెక్ చేసుకోవాలి.
9. నోటీసు ఆన్‌లైన్‌లో కనిపించకపోతే, స్థానిక BLO వద్ద, నియోజకవర్గం ERO మరియు AERO వద్ద వివరాలు తెలుసుకోవచ్చు.

## నోటీసుకు ఎలా స్పందించాలి?

1. నోటీసులో పేర్కొన్న కారణాన్ని మొత్తం చదవాలి. తర్వాత మీ ఓటరు వివరాలు సరైనవని నిరూపించడానికి ఆధారాలను సిద్ధం చేయాలి.
2. మీ స్పందనలో పేరు, EPIC కార్డు (ఓటరు కార్డు) నంబర్, ప్రస్తుత చిరునామా, మొబైల్ నంబర్, ఇతర వ్యక్తిగత వివరాలు ప్రత్యేకంగా ఉండాలి. అలాగే ఆధార్‌లాంటి గుర్తింపు, చిరునామా, పుట్టిన తేదీకి సంబంధించిన ఆధారాలను సమర్పించాలి.
3. పాత ఓటరు జాబితా వివరాలు ఉంటే, వాటి కాపీలు సమర్పించాలి. కుటుంబ సభ్యుల ఓటరు వివరాలు అవసరమైతే వారి ఆధారాలు కూడా ఇవ్వాలి.
4. నోటీసు ECI పోర్టల్‌లో కనిపిస్తే, వివరాలు మరియు పత్రాలను ఆన్‌లైన్‌లో సమర్పించే అవకాశం ఉంది.
5. కేవలం వెబ్‌సైట్‌లోనే కాకుండా, ECInet మొబైల్ యాప్‌లో కూడా వివరాలను, ఆధారాలను అప్‌లోడ్ చేయవచ్చు.
6. ఆన్‌లైన్‌లో సమర్పించిన ఆధారాల జిరాక్స్ కాపీలను సంబంధిత BLOలకు అందించడం మంచిది.
7. ఓటరు వివరాలను పూర్తిగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయకపోతే ఇబ్బందులు ఉంటాయని ఎన్నికల శాఖ అధికారులు తెలిపారు.

**డిస్క్లైమర్ -** వోటర్లు పూర్తి సమాచారానికి ECI వెబ్‌సైట్‌ను చెక్ చేయమని కోరుతున్నారు.

పబ్లిక్ ఇంటరెస్ట్ కోసం సిద్ధం చేసినది
అశ్విన్ నలారి నాయుడు
98491 94366
UFERWAS టీమ్




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com